بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4 సంచిక 40

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**03 అక్టోబర్ 2019, 03 సఫర్ 1441, హి.ఖ, 03 ఇఖా 1398, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِيْنَ اِذَا فَعَلُوْا فَاحِشَةً اَوْ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ ذَكَرُوا اللّٰهَ فَاسْتَغْفَرُوْا لِذُنُوْبِهِمْ ۪ وَمَنْ يَّغْفِرُ الذُّنُوْبَ اِلَّا اللّٰهُ ۪۟ وَلَمْ يُصِرُّوْا عَلٰى مَا فَعَلُوْا وَهُمْ يَعْلَمُوْنَ

“ దుష్కృత్యములు చేయువారును, తమ ఆత్మలను సంక్షోభము కల్గించు వారును, అల్లాహ్‌ను స్మరించుచు తమ పాపములకు క్షమాభిక్ష కోరుకుందురు. అల్లాహ్ తప్ప పాపములను ఎవడు క్షమించును. తాము చేసిన తప్పిదములను సమర్థించుకొనుటకు ప్రయత్నింపరు.”(ఆలే ఇమ్రాన్: 136)

నీ జీవిత తుది శ్వాస వరకు ప్రార్ధనలు సల్పుము, దానములు చేయుము, మరియు నీ మాతృమూర్తిని సేవించుకొనుము అని అల్లాహ్ ఆదేశించినట్లు హజ్రత్ మసీహ్ తెల్పెను. ఇప్పుడు చెప్పండి ఈ విధులన్నింటిని ఆకాశంపై నెరవేర్చుట సాధ్యమేనా?.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ నోటితో పలికించిన సూక్తి పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నదను విషయమును గుర్తుంచుకొనవలెను. وَاَوْصٰنِيْ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ مَا دُمْتُ حَيًّا ۝ وَّبَرًّا بِوَالِدَتِيْ నీ జీవిత తుది శ్వాస వరకు ఆరాధనలు కొనసాగించుము, దానములు చేయుము, మరియు నీ మాతృమూర్తిని సేవించుకొనుము అని అల్లాహ్ ఆదేశించినట్లు హజ్రత్ మసీహ్ తెల్పెను. ఇప్పుడు చెప్పండి ఈ విధులన్నింటిని ఆకాశంపై నెరవేర్చుట సాధ్యమేనా. కావున ఏ వ్యక్తి హజ్రత్ మసీహ్ విషయంలో అతను తన శరీరంతో పాటు ఆకాశంపైకి వెళ్ళినాడని విశ్వసించుతాడో అతడు పైన పేర్కొనిన సూక్తి ప్రకారం ఈ విషయమును కూడ హజ్రత్ మసీహ్ విషయంలో అంగీకరించవలసి యుంటుంది అది ఏమనగా తౌరాత్ మరియు ఇన్‌జీల్‌లో మానవుని కొరకు నిర్దేశించబడిన ఆజ్ఞలన్నియు నేడు కూడ హజ్రత్ మసీహ్ నెరవేర్చవలసి యుంటుంది. వాస్తవానికి ఇది అసాధ్యమైన పని. ఆశ్చర్యకరమైన విషయం ఏమనగా ఒక వైపు అల్లాహ్ తాలా ఓ ఈసా! నీ జీవితమంతయు నీ తల్లి సేవకు అర్పించుము అని ఆదేశిస్తూనే మరో వైపు ఈసా సజీవంగా ఉండగానే అతనిని అతని తల్లి నుండి దూరం చేయడం జరిగినది. అంతేగాక జీవితమంతయు విధి దానము చెల్లించుమని ఆదేశిస్తూనే అతను సజీవంగా ఉండగానే అతనిని విధి దానము చెల్లించలేని, మరియు విధి దానము చెల్లించమని ఇతరులకు కూడ బోధించలేనటువంటి ప్రాంతమునకు తీసుకెళ్ళెను. ప్రార్ధనలు సల్పుము అని హితభోద చేసి, విశ్యాస సమూహాల నుండి దూరం చేసెను. వాస్తవానికి ప్రార్ధనలను పరిపూర్ణం చేయుటకు వారి సహచర్యం తప్పనిసరిగా ఉండవలసినది. ఇలా తీసుకెళ్ళడం వలన జరిగే నష్టాలలో అధికంగా ఆచరణలను వీడడం, మానవ సేవలను నిష్క్రమించడం, మంచిని ప్రోత్సహిస్తు, చెడును నిర్మూలించడం వంటివి కనుమరు గవడం కాకుండ మరేదైన ప్రయోజనం చేకూరినదా ఒకవేళ అతను ఈ 1891 సం॥లు భూమి పైనే ఉన్నచో అతని ఉనికిలో గల అధ్భుతములన్నింటితో మానవకోటికి సకల ప్రయేజనములు చేకూరి ఉండేవి. కాని అతను పైకి వెళ్ళడం వలన అతని సమాజం మార్గభ్రష్టులుగా మారడం, ప్రవక్తలు నెరవేర్చవలసిన బాధ్యతలు మరిపింప జేయడంగాక మరే ఫలితము నిచ్చెను.

అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా తెల్పినట్లు ఏ మానవునికి కూడ అన్నపాణీయములు సేవించకున్నను సజీవంగా నుండే శరీరాన్ని ప్రసాదించ లేదు, అను సూక్తిని పరిశీలించినచో మన వ్యతిరేకుల అభిమతం ప్రకారం నేడు కూడ ఈసా ఆకాశంపై అన్నపాణీయములు సేవించుచు, విసర్జనలు చేయు చున్నాడని, అలాగే మానవ నిత్యఅవసరాలు ఉదా॥ దుస్తువులు, పాత్రలు మొ॥ వారి వద్ద కలవని విశ్వసించవలసి యుంటుంది. కాని ఇవన్నియు ఖుర్ఆన్, హాదీస్‌ల ద్వారా నిరూపించగలరా? ఏ మాత్రం సాధ్యం కాదు. చివరికి మన వ్యతిరేకులు ఏ విధముగానైతే వారు ఆకాశంపై జీవనం కొనసాగించుచున్నారో అది మానవ జీవన విధానానికి అతీతమైనదని, భూమిపై నివసిస్తున్న సగటు మానవుని కాలకృత్యాలన్ని వారి నుండి దూరంచేయబడినవి, అంతేగాక వారికి ప్రసాదించిన శరీరం అన్నపాణీయముల సేవనకు, దుస్తువుల సేకరణకు, మలమూత్ర విసర్జణలకు అతీతమైనదనియు, అన్నింటిని మించి భూమిపైగల మానవ శరీరంపై ప్రభావం చూపినట్లు వారికి ప్రసాదించిన శరీరంపై కాలం ఎలాంటి ప్రభావం చూపదని, మరియు వారికి ఏలాంటి ఆజ్ఞనలను పాటించవలసిన అవసరం లేదని సమాధానం ఇచ్చెదరు. అందుకు సమాధానం ఏమనగా ఆ మట్టి శరీరములు ఏనాటి వరకు జీవనంను కల్గియుంటాయె ఆనాటి వరకు ఈ పరికరాల నుండి వేరుచేయబడవని అల్లాహ్ తాలా స్పష్టంగా తెలియ పర్చడం జరిగినది. అల్లాహ్ తాలా తెలిపినట్లు وَمَا جَعَلْنٰهُمْ جَسَدًا لَّا يَاْكُلُوْنَ الطَّعَامَ తో బహిర్గతమగునది ఏమనగా ఈ సూక్తిలో భాగం అనగా సమస్తం అని అర్ధం. అనగా ఏ ప్రవక్త శరీరం కూడ అన్నపాణీయములు లేకున్నను సజీవంగా నుండునట్లు రూపకల్పన చేయబడలేదు. కాని ఈ సంధర్భములో అన్న పాణీయములతో ముడిపడి ఉన్న అవసరాలన్నింటిని కూడ సూచన ప్రాయంగా తెల్పడం జరిగినది.

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(ఖుత్బా జుమా ఏప్రిల్ 24,, 2015) ధర్మ వ్యతిరేకులు సమాజంలో నేడు ఒక ప్రశ్నను అధికముగా వ్యాపింప జేయుచున్నారు. లేదా సరైన మార్గదర్శనం లభించనందున వారు ధర్మము నుండి మరియు దైవము నుండి దూరమగుచున్నారు. ప్రశ్న ఏమనగా సద్గుణములున్నచో లేదా ప్రాపంచిక విద్య సద్గుణముల వైపు తీసుకెళ్లినచో ధర్మపు అవసరమేమున్నది? మీకు సద్గుణములు బోధించునని ధర్మము మరియు ధర్మవిశ్లేషకులు దావా చేయుచున్నారు. ధర్మమును ఆచరించకున్నను మాలో మంచి గుణములున్నవి, ధర్మమును విశ్వసించే వారికంటే ప్రాపంచికులలోనే సద్గుణములు అధికముగా గలవని కూడ అందురు. ప్రత్యేకముగా ఇస్లాంను ఈ కోణములో అపవాదనకు గురిచేయుచున్నారు.

ఇతర ధర్మములలోని అధికులు ధర్మము నుండి దాదాపు దూరమైనారు. ఒక ఇస్లాం మాత్రమే, అనగా ఇస్లాంను విశ్వసించే వారిలోని అధికులే తాము ధర్మమును విశ్వసించుచున్నామని ప్రకటించుకొందురు. ఆచరణ రహిత ముస్లింలు కూడ తాము ముస్లింలమని బహిరంగంగా ప్రకటించుకొందురు అందువల్లనే వాస్తవంగా ఇస్లాంపై దాడులు జరుగుచున్నవి. ధర్మము నుండి దూరము చేయుటకు వివిధ పద్ధతులను, విభిన్న విధానములను ప్రవేశ పెట్టి మన బాలలు, నవయువకుల ఆలోచనలను కలుషితము చేయుటకు కృషి చేయుచున్నారు. ప్రత్యేకంగా పాశ్చాత్య దేశాలలో ఏ విద్యా విధానమైతే ఆచరణలో గలదో, అందులో అన్వేషణ, పరిశోధనల గూర్చి అధిక శ్రద్ధను చూపడం జరుగుతుంది. ఇది చాలా మంచి విషయం, ఇలా శ్రద్ధ చూపవలెను. కాని ఇందుకు సరియైన పద్ధతులు కూడ ఉండవలెను.

ఏమైనప్పటికి నవయువకులు లేదా యవ్వనములో అడుగిడుచున్న బాల బాలికలు తమ మేథస్సులో తలెత్తిన రక రకాల ప్రశ్నల పరిష్కారం కొరకు కుటుంబీకుల లేదా తల్లిదండ్రుల వద్దకు వచ్చినప్పుడు, వారి తల్లిదండ్రులు వారి ఆర్థిక, సామాజిక అవసరాలలో నిమగ్నమైనందున ప్రశ్నలకు సమాధానములిచ్చే సమయం ఉండనందున లేదా వారికి సమాధానములు తెలియని మూలంగా వారి ప్రశ్నలకు సమాధానాలిచ్చుటకు బదులు కొన్ని సంధర్భాలలో వారిని నిశ్శబ్దపరుచుటకు ప్రయత్నింతురు. తద్వారా యవ్వనములో అడుగిడుచున్న బాలలో ధర్మము ఇస్లాం అయినను దాని ప్రకటన సత్యమైనను, అన్ని సమస్యలకు పరిష్కారము గలదని ప్రకటన ఉన్నప్పట్టికి నేటి కాలము ప్రకారము పరిష్కారము లభించడం లేదు, సమాధానము తెలియడంలేదు. లేదా పెద్దల ఆచరణ, పిల్లలకు ఇవ్వబడుచున్న బోధనలో వ్యత్యాసం ఉండడం వలన పిల్లలు కొంత కాలము వరకు బోధనను విని మౌనముగా యుందురు. కాని స్వాతంత్ర్యము లభించగానే ధర్మము నుండి దూరమగుదురు. తదుపరి ధర్మము నుండి దూరం తీసుకెళ్ళేవారి చేతిలో చిక్కెదరు. ఇందు మూలంగానే ఇస్లాం అందమైన విధ్యను, సజీవ దైవాన్ని కల్గియున్నను నేడు ముస్లిములలో కూడ ధర్మమును, దైవాన్ని వ్యతిరేకిచే వారు ఎందరో యున్నారు.

ఇలాంటి పరిస్థితులలో మనము ఏ విధముగా ధర్మమును అనుసరించగలము, మన సంతానమును ఏ విధముగా కాపాడుకోగలము అని మనలో మనము తప్పక ఆలోచించు కొనవలెయును. ఇస్లాం పరిపూర్ణమైన ధర్మమనుటలో మరియు అనేక సమస్యలకు పరిష్కారం చూపినదనుటలో ఎలాంటి సందేహము లేదు. పవిత్ర ఖుర్ఆన్ ఒక సంపూర్ణమైన, సమస్తమైన గ్రంథము. మరియు ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గ్రంథపు సమగ్రమైన ఆదర్శంను తమ జీవితం ద్వారా చూపించడం జరిగినది. వారి ఆదర్శ ప్రదమైన జీవితం వలనే వారి అనుచర వర్గంలో కూడ ఒక విప్లవం నెలకొన్నది. వారు ధర్మమును గ్రహించిరి, సద్గుణములను అలవర్చుకొనిరి. అంతేగాక ప్రాపంచిక అభివృద్ధిని కూడ సాధించిరి. అయినను వారు ప్రతి ఒక్కదానిని అనగా ధర్మమునకు ఏంతటి ప్రాధాన్యత నివ్వవలెను?, సద్గుణములను ఎచట నుండి పొందవలెను?, ప్రాపంచిక అభివృద్ధి అనగా ఏమిటి? వాటి వాటి స్థానమును కూడ తెలుసుకునే అనుభవమును కూడ పొందిరి.

కావున మన యువకులు, యవ్వనంలో అడుగు పెట్టు బాలలు మరియు ప్రత్యేకించి పెద్దలు గుర్తుంచుకొనవలసిన విషయం ఏమనగా రాబోవు తరాలను సంరక్షించు కొనవలసిన బాధ్యత మనపైనే గలదు. అందుకోసం మనము ధర్మము యొక్క అవసరమును, ప్రాపంచిక అభివృద్ధిని, సద్గుణముల అవలంభనను తెలుసుకొనుటకు ప్రయత్నించ వలెను. మరల వాటికి అనుగుణంగా మన జీవితాలను మరల్చుకొనవలెయును. పెద్దలు ఈ సూక్ష్మాంశమును గ్రహించినట్లయితే భావితరాలను సంరక్షించుకోగలము. యువకులు ఈ సమగ్రాంశాన్ని అర్ధంచేసుకున్నట్లయితే ధార్మికముగా , ప్రాపంచికముగా అభివృద్ధి చెందు మార్గములు వారిపై తెరువబడును. అంతేగాక ఇస్లాం యొక్క విద్య ఎంతో సుందరమైనదనే అంశం మరియు ఆ విద్యను వ్యతిరేకించేవారు అసత్యులని కూడ వారికి తెలియును.

అధర్మికులు, ధార్మిక వ్యతిరేకులు నేడు అధికముగా ప్రజలలో లేవనెత్తుతున్న ఈ సమస్య క్రొత్తది కాదు. గతంలో కూడ అప్పుడప్పుడు ఇలాంటి ప్రశ్నలను సంధించేవారు. ధర్మముపై క్రమంగా ఆరోపణలు చేయువారు ఇలాంటి సమస్యలను, వీటికి అనుకూలమైన ఇతర విషయాలను లేవనెత్తుతారు. తద్వారా ధర్మముపై వారు చేయుచున్న ఆరోపణలు సరైనవే అని ప్రజలు విశ్వసించు చుందురు. ఎందుకనగా వారు ఏనాడు కూడ ధర్మమును సరిగా అర్ధం చేసుకొనుటకు ప్రయత్నించలేదు. వారికి తోడుగా కొందరు పేరు, ప్రఖ్యాతలు గాంచిన ఉలమాలు వారి స్వీయకల్పిత తప్పుడు పరిష్కారముల వలన లేదా సరైన ధార్మిక అవగాహన లేకున్నను విద్యావంతులైన యవతను మిక్కిలి సమస్యలలోనికి నెట్టుచున్నారు. ఈ కాలములో ఈ సమస్యలు, చిక్కుల నుండి రక్షించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ పంపి మన పై ఉపకారము చేసెను. వీటిని అర్థము చేసుకునే ప్రతిభను వారు అలైహిస్సలాం మనలో కల్పించిరి. ఈ సమస్యలను అర్థము చేసుకొని పరిష్కరించుకొనుటను మనపై సులభము చేసిరి. ఒకసారి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ప్రవర్తనల దిద్దుబాటు, బాహ్య ప్రగతి, ధర్యము మధ్య సంబంధమేమిటి? వాటిని ఇస్లాం ఏ కోణములో చూడును ? దీని వాస్తవికతను ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా తమ ఆచరణల ద్వారా మనకు వివరించిరి ? అనే అంశములపై ఖుత్బా ఇచ్చిరి. నేను తెల్పినట్లు వారు వారి ప్రసంగంలో వీటిని గూర్చి చర్చించుచు విపులముగా వివరించిరి. వారి ప్రసంగం నుండి ప్రయోజనం పొందుతు నేను ఆ ఆంశములను మీ ముందు ప్రవేశపెట్టెదను.

మనము ప్రపంచానికి ఈ విషయాన్ని చాటుతాము, వాస్తవానికి ఇది సరైనదే. ఇస్లాం ధర్మపు ఘనత ఏమనగా దానిని అల్లాహ్ తాలా మానవుని అస్థిత్వమునకు అనుగుణంగా నిర్ధారించి అవతరింపజేసెను. ఇస్లాం సహజమైన ధర్మమను విషయమును దృష్టియందుంచుకొని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్ ఈ విధముగా ఉపన్యసించిరి.

ధర్మము, సద్గుణములు, మానవుని శరీరముతో ముడిపడియున్న అవసరాలన్నియు పరస్పరము పెనవేసుకొని యున్నాయి, కావున వీటిని వేరు చేయుట కష్టతరము. అనగా ఏవరైతే ధర్మమును విశ్వసించుదురో వారు సద్గుణములను ధర్మమునుండి వేరుగా భావించరు. అంతేగాకా ధర్మము నా ప్రపంచము అవసరము తీర్చినందున. ఇవి నా అవసరములు కావు అని కూడ అనలేడు. ఒకవేళ ప్రతి ఒక్కరు నాకిప్పుడు ఏ అవసరము లేదని ఆలోచించినచో ప్రపంచ ప్రగతి చక్రం నిలిచిపోవును. అనగా ఇవన్నియు పరస్పరము అనుబంధమై యున్నవి. ధర్మము కూడ, సద్గుణములు కూడ, ప్రాపంచిక ప్రగతి కూడ, అయినను వీటిలో తేడా కూడ యున్నది. ధర్మమును నమ్మనివారు మంచి సద్గుణములు, ప్రాపంచిక ప్రగతిని కూడ, మానవుని అవసరమని తెల్పుచు తప్పించుకొందురు. కాని ఒక స్వచ్ఛమైన ముస్లిం ధర్మపు అవసరం తప్పక గలదని, దేవుని వద్దకు చేరుటకు అదే సరైన మార్గమును చూపునని అంగీకరించును.

(9వ పేజిలోని రెండవ కాలంలో చదువుము)

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించుచున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ హుజల్లి (రజి). హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ హుజల్లి (రజి)ను అబూ అబ్దుల్లాహ్ అని కూడ పిలిచెదరు. వీరు బనూ హుజైల్ తెగకు చెందినవారు.

వీరు పగలంతా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఉంటూ హదీస్‌లను సేకరించేవారు. రాత్రివేళలో ఆ మిద్దేపై పడుకునేవారు. అరబి భాషలో మిద్దేను సుఫ్ఫా అంటారు. అందుకే వీరికి అస్సుహాబే సుఫ్ఫా అని పేరు వచ్చింది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వీరి పట్ల చాలా ప్రేమానురాగాలు ఉండేవి. వారితో పాటు హుజూర్ (స) మస్జిద్‌లో కూర్చునేవారు. వారితో పాటు కలసి భోజనం చేసేవారు, పైగా వారిని గౌరవించాలని ఇతరులకు ఉపదేశించేవారు. అనగా వీరు ఇక్కడే కూర్చొని ఉన్నందున, ఎలాంటి బయటి పనులు చేయకుండా ఉన్నందున వారిని అగౌరవ పర్చరాదు, వారిని అవమాన పర్చరాదు అని ఉపదేశించేవారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వీరి పట్ల చాలా ప్రేమానురాగాలు ఉండేవి. వారితో పాటు హుజూర్ (స) మస్జిద్‌లో కూర్చునేవారు. వారితో పాటు కలసి భోజనం చేసేవారు, పైగా వారిని గౌరవించాలని ఇతరులకు ఉపదేశించేవారు. అనగా వీరు ఇక్కడే కూర్చొని ఉన్నందున, ఎలాంటి బయటి పనులు చేయకుండా ఉన్నందున వారిని అగౌరవ పర్చరాదు, వారిని అవమాన పర్చరాదు అని, వారిని గూర్చి కొన్ని సందర్భాలలో వీరు నా కోసమే ఇక్కడ ఉంటున్నారు, నేను చెప్పిన విషయాలను నేర్చుకుంటున్నారు, కావున మీరు వీరిని గౌరవించాలి, వారికి మర్యాధనివ్వాలి అని సెలవిచ్చేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమ కొందరి అనుచరులను గూర్చి ఈ విధమైన దైవవాణి అందినది. వారికి కూడ ఇలాంటి వారే లభించెదరు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జీవనం కొనసాగించిన అస్హాబే సుఫ్ఫా ఎంతో గొప్ప స్థాయిగలవారు, ఎంతో పటిష్టమైన విశ్వాసాన్ని కల్గి యున్నవారు, వారు చూపించినటు వంటి వినయ విధేయతలు అందరికి ఒక ఆదర్శం. నీకు అలాంటి కొందరు అనుచరులను అనుగ్రహిస్తానని అల్లాహ్ తాలా నాకు కూడ తెలిపెను.

ఇప్పుడు నేను ఈ రోజు జనాజ నామాజ్ చదువించవలసిన ఒక క్రీ॥శే॥ని గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. వారి జనాజ కూడ ఇక్కడే ఉన్నది. వారి పేరు తాహిర్ ఆరిఫ్. వీరు చాలా కాలం వరకు ఎంతో సహనంగా అనార్యోమును ఎదుర్కొనుచూ చివరికి ఆగష్టు 26వ తేదిన మృతి చెందినారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వారు క్యాన్సర్ బాధితులు. చాలా కాలం వరకు వారు ఆ బాధను ఎంతో సహనంతో అనుభవించారు. వాస్తవానికి వీరు ఒక ప్రభుత్వ ఉద్యోగులు. చాలా ఉన్నత స్థాయి అధికారంలో ఉండేవారు. అక్కడి నుండి వారు పదవి విరమణ పొందారు. ఆ తరువాత నేను వారిని ఫజలే ఉమర్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా నియమించాను. ఈ విధముగా వారు తమ తుది శ్వాస వరకు ఫజలే ఉమర్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు, అలా ధార్మిక సేవకునిగా పేరు గాంచారు.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 30 ఆగష్టు 2019 ( 30 జహూర్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేడు నేను ప్రస్తావించుచున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ హుజల్లి (రజి). హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ హుజల్లి (రజి)ను అబూ అబ్దుల్లాహ్ అని కూడ పిలిచెదరు. వీరు బనూ హుజైల్ తెగకు చెందినవారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతి స్సహాబ సంపుటి 3, పుట 563, ఉత్బా బిన్ మస్‌వూద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2008)

హజ్రత్ ఉత్బా బిన్ హుజల్లి (రజి) బనూ జుహ్రా తెగకు మిత్రపక్షకులు. వీరి (రజి) తండ్రి గారి పేరు మసూద్ బిన్ ఘాఫిల్. వీరి తల్లి పేరు ఉమ్మే అబ్ద్ బిన్తే అబ్ద్‌వుద్. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) వీరి సొంత సోదరులు. హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) మక్కాలో ఇస్లాం ప్రారంభ కాలంలో ఇస్లాంను స్వీకరించిన వారిలో ఒకరు. ఎబిసీనియా వైపు రెండవ సారి ప్రస్థానం చేయువారిలో వీరు (రజి) పాల్గొన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 4, పుట 381, ఉత్బా బిన్ మసూద్, దారుల్ అహయ అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1996)

హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) అస్స్‌హాబే సుఫ్ఫాగా పరిగణింప బడేవారిలో ఒకరు. ( అల్ ముస్తద్రికుల్ అలా సహీహైయిన్, లిల్ హాకిం, సంపుటి 5, పుట 1615, కితాబుల్ హుజ్రత్ హదీస్ 4294, ప్రచరణ నజారతే ముస్తఫా అల్ బాజ్ మక్కతుల్ ముకర్రము. 2000)

సుఫ్ఫాలను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) అనేక చారిత్రాత్మక గ్రంథాలను ఆధ్యాయణం చేసి ఎంతో వివరణాత్మముగా వ్రాసినారు. వారిట్లు వ్రాసిరి. మస్జిద్ యొక్క ఒక కోణలో పైకప్పువేయబడిన ఒక మిద్దే నిర్మించడం జరిగింది. దానిని సుఫ్ఫా అని అందురు. ఈ మిద్దేను ఇళ్ళు, కుటుంబసభ్యులు లేని నిరుపేద ముహాజిర్ల కోసం నిర్మించడం జరిగింది. వారందరు అక్కడే ఉండేవారు, అందుచేత వారిని అస్‌హాబే సుఫ్ఫా అని పిలిచేవారు. రాత్రింభవళ్ళు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉండడం, ప్రార్థనలు చేయడం, పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేయడం వీరి రోజు వారి దినచర్య. వీరికంటూ ఒక ప్రత్యేక ఆధాయము ఉండేది కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా వీరి మంచి చెడులను చూచుకునేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఎప్పుడు బహుమతులు ఏ రూపంలో వచ్చినను వారి కోసం కొంత భాగాన్ని తప్పకుండా కేటాయించేవారు. లేనిచో ఇంట్లో ఉన్న వాటిలో నుండి వారికి కూడ భాగంను కేటాయించి ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో స్వయముగా హుజూర్ (స) ఆకలితో ఉంటూ అస్‌హాబే సుఫ్ఫా కొరకు తగిన భోజన ఏర్పాట్లు చేసేవారు. అన్సార్‌లు కూడ వారి ఆతిథ్య విషయంలో సాధ్యమైనంత వరకు సహకరిస్తూండేవారు. వారి కోసం ఖర్జూరపు గుచ్ఛలను తీసుకొచ్చి మస్జిద్‌కు అంట్టి పెట్టుకొని ఉన్న ఆ మిద్దేకు వ్రేలాడదీసేవారు. అయినా కూడ వారి పరిస్థితి ధయనీయముగానే ఉండేది. కొన్ని సందర్భాలలో ఆకలితో అలమటించే వారు. ఇలాంటి పరిస్థితులు చాలా కాలం పాటు కొనసాగాయి. మదీనాలో జనాభ పెరగడం వలన కొందరికి పనులు లభించసాగాయి. మరి కొందరికి బైతుల్ మాల్ వ్యవస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించేవారు. (సీరత్ కాతమున్నబీయ్యీన్, పుట 270, బషీర్ అహ్మద్ ఎం.ఏ)

మరికొన్ని చోట్ల వారిని గూర్చి పూర్తి వివరణాత్మకముగా గలదు. ఆ వివరాలు ఈ విధముగా గలవు. వీరు పగలంతా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఉంటూ హదీస్‌లను సేకరించేవారు. రాత్రివేళలో ఆ మిద్దేపై పడుకునేవారు. అరబి భాషలో మిద్దేను సుఫ్ఫా అంటారు. అందుకే వీరికి అస్సుహాబే సుఫ్ఫా అని పేరు వచ్చింది. వీరిలో ఎవరికి

కూడ ఒకే సమయంలో దుప్పటి గాని, దోతిగాని ఉండేది కాదు. వారు దుప్పటిని తొడల క్రింది వరకు వచ్చునట్లు శరీరానికి చుట్టుకునేవారు. శరీరానికి సరిపడు దుస్తువులు వారి ఉండేవి కావు. హజ్రత్ అబూహురైరహ్ (రజి) కూడ ఈ వర్గీయులకు చెందినవారే. వారు ఇలా ఉల్లేఖించిరి. అస్సుహాబే సుఫ్ఫాలో సుమారు 70 మంది వరకు కనీసం వారి తొడల వరకు కప్పుకొనుటకు దుస్తువులు ఉండేవి కావు. మరి కొందరు దుప్పటిని కప్పుకున్నచో మోకాళ్ళపై వరకే వచ్చేది. భోజనం కోసం వారిలో ప్రతి రోజు కొందరు అడివికి కట్టెలు తీసుకవచ్చి అమ్మేవారు, తద్వారా వచ్చిన డబ్బులతో తమ తోటి సోదరులకు కూడ భోజన ఏర్పాట్లు చేసేవారు. అందుకే అన్సారులలో అనేకులు ఖర్జూరపు గుచ్చలను తీసుకవచ్చి మస్జిద్‌కు అంటిపెట్టుకొని ఉన్న ఆ మిద్దేకు వ్రేలాడదీసేవారు. ఇతరులు వచ్చి ఆ దృశ్యాలను చూసి వీరి మూర్ఖులు, పిచ్చివారు, అనవసరముగా వీరు ఇక్కడే పడి ఉంటారు అని భావించేవారు. మరి కొందరు వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహాన్ని వదలలేనంత పిచ్చివారైనారని భావించే వారు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఎక్కడి నుండైన ఏదేని పదార్థాలు, తినుబండారములు సద్కా నిమిత్తం వచ్చినచో దానిని హుజూర్ (స) వారికి పంపించేవారు. ఎప్పుడైన ఆతిథ్య భోజనము వచ్చినచో హుజూర్ (స) స్వయముగా వారితో పాటు కూర్చొని అందరు కలసి భుజించేవారు. సాధారణముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని రాత్రివేళ భోజనానికి అన్సార్‌ల గృహాలకు పంపేవారు. అనగా తమ తమ స్థోమతను బట్టి అన్సార్‌లు ఒకరు లేదా ఇద్దరు అనుచరులను భోజనానికి తమ తమ గృహాలకు తీసుకవెళ్ళేవారు. మరి కొన్ని సందార్భలలో ముహాజిర్లల గృహాలకు కూడ పంపేవారు. కొన్ని సందర్భాలలో అన్సార్‌లకు అప్పజెప్పేవారు. హజ్రత్ సాఅత్ బిన్ ఉబాదహ్ (రజి) ఒక సుసంపన్నమైన ధనికులు. కొన్ని సందర్భాలలో వారు 80 మంది వరకు భోజనానికి తమ గృహానికి తీసుకవెళ్ళేవారు. రాత్రివేళలా వారికి భోజనాన్ని ఏర్పాట్లు చేసేవారు. ఒకే సారి 80 మందికి ఆతిథ్యమిచ్చు సామర్థ్యం వారికి ఉండేది. వివిధ ఉల్లేఖనముల ప్రకారం లేదా కొన్ని ఉల్లేఖనముల ప్రకారం అస్‌హాబేసుఫ్ఫాలు ఒక్కొక్క సందర్భములో ఒక్కొక్క సంఖ్యకు అనుగుణముగా ఉండేవారు. కొన్ని సందర్భాలలో తక్కువగా 12 మంది వరకు మరి కొన్ని సందర్భాలలో ఎక్కువ 300ల వరకు అస్‌హాబే సుఫ్ఫాలు ఉండేవారు. మరి కొన్ని కథనాల ఆధారముగా వీరి సంఖ్య సుమారుగా 600 వరకు కూడ ఉండేది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వీరి పట్ల చాలా ప్రేమానురాగాలు ఉండేవి. వారితో పాటు హుజూర్ (స) మస్జిద్‌లో కూర్చునేవారు. వారితో పాటు కలసి భోజనం చేసేవారు, పైగా వారిని గౌరవించాలని ఇతరులకు ఉపదేశించేవారు. అనగా వీరు ఇక్కడే కూర్చొని ఉన్నందున, ఎలాంటి బయటి పనులు చేయకుండా ఉన్నందున వారిని అగౌరవ పర్చరాదు, వారిని అవమాన పర్చరాదు అని ఉపదేశించేవారు. వారిని గూర్చి కొన్ని సందర్భాలలో వీరు నా కోసమే ఇక్కడ ఉంటున్నారు, నేను చెప్పిన విషయాలను నేర్చుకుంటున్నారు, కావున మీరు వీరిని గౌరవించాలి, వారికి మర్యాధనివ్వాలి అని సెలవిచ్చేవారు. ఒకసారి అస్‌హాబే సుఫ్ఫా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఈ ఖర్జూర ఫలములు మా కడుపును మాడుస్తున్నాయి, కేవలం ఖర్జూర ఫలములే తినుటకు అందుబాటులో ఉంటున్నాయి కాని ఇతర పదార్థాములు ఏమియును అందుబాటులో లేవని అని పిర్యాధు చేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఫిర్యాదును విన్న తరువాత వారికి నచ్చజెప్పుటకై ఒక ప్రసంగం చేసిరి. అందులో హుజూర్ (స) వారిని ఉద్దేశించి ఇలా బోధించిరి. మా కడుపులను ఖర్జూర ఫలములు మాడ్చివేస్తున్నాయని మీరు ఫిర్యాదు చేశారు. మదీనా వాసులకు ఖర్జూర ఫలములే భోజనంతో సమానమనే విషయం మీకు తెలియదా?. వీరు వారి వద్ద ఉన్న పదార్థాములనే మనకు కూడ భోజనముగా పంపిస్తున్నారు. వాటినే నేను మీకు అందిస్తున్నాను. మరల హుజూర్ (స) ఇట్లనిరి. దేవునిపై ప్రమాణం! అల్లాహ్ సందేశహరుని గృహములో సుమారు గత రెండు మాసాల నుండి పొయ్యి అంటించబడలేదు. అనగా నేను మరియు నా కుటుంబ సభ్యులు కూడ ఖర్జూర ఫలములను భుజిస్తూనే జీవితంను గడుపుతున్నాము. మొత్తానికి ఈ అస్‌హాబే సుఫ్ఫా చాలా విచిత్రమైన స్వభావంను కల్గినవారు. ఖర్జూర ఫలములను గూర్చి ఫిర్యాదు చేశారు, అవి వారి కడుపును మాడుస్తున్నాయి అని విన్నవించుకున్నారు. అయినా కూడ ఆ ప్రాంతాన్ని వీడి వెళ్ళుటకు సిద్దముగా లేకుండిరి. వారు ఎంతో పరిపూర్ణమైన విధేయతతో అక్కడే కూర్చునేవారు. అనేకసార్లు ఆకలి దప్పికలతో, మరి కొన్ని సార్లు కేవలం ఖర్జూరఫలములతో, మరి కొన్ని సందర్భాలలో ఏ ది దొరికినను దానిని భుజించే జీవితంను కొనసాగించేవారు. వారిని గూర్చి మరల ఈ విధముగా కూడ లిఖించబడింది. రాత్రివేళలో వారు ప్రార్థనలు చేస్తూ పవిత్ర ఖుర్‌ఆన్ పరాయణం చేసేవారు. వారికి కొరకు ఒక ముఅల్లిమ్‌ను కూడ ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా వారు రాత్రివేళలో వారి వద్దకు వెళ్ళి నేర్చుకునేవారు. ఎవరికైతే చదవడం రాదో, ఎవరికైతే పవిత్ర ఖుర్‌ఆన్ పరాయణం సరిగా రాదో , ఎవరైతే పవిత్ర ఖుర్‌ఆన్ అధ్యాయాలను కంఠస్థం చేయాలని భావిస్తున్నారో వారి కొరకు ఒక ముఅల్లిమ్‌ను నియమించడం జరిగింది. వారు వారికి రాత్రివేళలో నేర్పించేవారు. అందువలనే వారిలో అధికులను ఖారి (పవిత్ర ఖుర్‌ఆన్ కంఠస్థులు) అని పిలిచేవారు. కావున ఇస్లాం ప్రాచారం నిమిత్తం ఎక్కడికైన ఎవరినైన పంపవలసి వచ్చినచో వీరిలో నుండే ఆయా ప్రాంతాలకు పంపేవారు. అలా వీరు చదవడం, వ్రాయడం నేర్చుకున్న తరువాత వీరు ఖారిలుగా పిలువబడేవారు. ఇతరులకు ఇస్లాం బోధనలు నేర్పించుటకు కూడ వీరు పంపబడేవారు. తరువాత కాలంలో ఈ అస్‌హాబే సుఫ్ఫాకు చెందిన అనుచరులే గొప్ప గొప్ప పదవులను చేపట్టారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబూహురైరహ్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో బెహ్‌రైన్ దేశానికి గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత హజ్రత్ ముఅవియా (రజి) కాలంలో మదీనాకు గవర్నర్‌గా నియమించబడ్డారు, హజ్రత్ సాఅద్ బిన్ అబి వఖాన్ (రజి) బస్రాకు గవర్నర్‌గా నియమించబడ్డారు, వారే కుఫా నగరానికి శంకుస్థాపన చేశారు, హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) మదాయిన్ నగరాలకు గవర్నర్‌గా నియమించబడ్డారు, హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) కుఫాకు గవర్నర్‌గా నియమించబడ్డారు. వీరందరు అస్‌హాబే సుఫ్ఫాకు చెందినవారే. హజ్రత్ ఉబాదహ్ బిన్ జర్రహ్ ఫలస్తీన్‌కు చెందిన గవర్నర్. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) హజ్రత్ అబ్దుల్ బిన్ అజీజ్ గారి కాలంలో మదీనాకు గవర్నర్‌గా నియమించబడ్డారు. వీరిలో నుండే ఒక సైన్యాధక్షుడు ఇస్లాం విజయాల కోసం చాలా కృషి చేసిన వారు గలరు, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) కేవలం సైన్యాధక్షుడిగా బాధ్యతలు చేపట్టడమే కాకుండా హజ్రత్ ఉమర్ (రజి) ఖజా బోర్డుకు అధ్యక్ష ఖాజిగా నియమితులైనారు. (సీరతుస్సహాబ సంపుటి 5, పుట 548-550, దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) ఇలా ఉల్లేఖించిరి. నేను నిరుపేదలైన ముహాజిర్ల మధ్యకూర్చున్నాను. అనగా వారు తమ అర్ధ నగ్న శరీరాన్ని కప్పుకునే ప్రయత్నం చేస్తున్న అస్‌హాబే సుఫ్ఫాల మధ్యలో కూర్చున్నాను. సుమారుగా సగం శరీరమే కప్పుకొని ఉన్నారు, దానిని కూడ చాలా కష్టముగా కప్పుకొన్నారు. మరల వారిట్లనిరి. మాలో ఒకరు పవిత్ర ఖుర్‌ఆన్ పరాయణం చేయుచుండిరి. అంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి చేరుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ నిలబడిన సమయంలో ఖారిగారు మౌనంను పాటించిరి. తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాంలు తెల్పి ఏమిచేయున్నారు అని కుశల ప్రశ్నలడిగిరి. అందుకు మేము ఖారీలు మాకు పవిత్ర ఖుర్‌ఆన్ చదువి వినిపిస్తున్నారు, మేము దైవ గ్రంథమును ఆలకిస్తున్నాము అని సమాధానమిచ్చాము. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లనిరి. స్తోత్రములన్నియు ఆ దైవానికే చెందును. నా సమాజంలో కొందరి పట్ల సహనంగా వ్యవహరించుమని , అది కూడ ఏ విధముగానైతే వీరు సహనంను పాటిస్తున్నారో అదే విధముగా మీరు కూడ సహనంను పాటించమని నన్ను ఆదేశించెను. ఉల్లేకుడు మరల ఈ విధముగా తెలిపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమను మాలో పరిగణింపజేసుకొనుటకు మాలో కూర్చిండిపోయిరి. ఆపై హుజూర్ (స) తమ శుభప్రదమైన చేతితో ఒక వలయాకారంను గీసి తమ చుట్టు అందరిని కూర్చొబెట్టుకొనిరి. హుజూర్ (స) ఆ వృత్తం మధ్యలో కూర్చొనిరి.

తద్వారా అందరి ముఖములు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంవైపు ఉన్నాయి. కథకుడు మరల ఇట్లనిరి. బహుశ నా దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను తప్ప మరెవరిని కూడ గుర్తుపట్టలేదు. కథకుడు ఇట్లనిరి. అక్కడ పెద్ద సంఖ్యలో అనుచరులు ఉండడం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం నన్ను మాత్రమే గుర్తు పట్టిరి. అప్పుడు హుజూర్ (స) ఇట్లనిరి. ఓ నిరుపేదలుగా ఉన్నటువంటి ముహాజిర్లారా! మీకు ఒక శుభవార్తనందిస్తున్నాను. ప్రళయదినమున సంపూర్ణ తేజస్సుతో మీరు సంపన్నుల కంటే సగదినము ముందుగానే స్వర్గములోకి ప్రవేశించెదరు. ఈ సగ దినము 500ల సంవత్సరాలతో సమానం. (సునన్ అబూ దావూద్ కితాబుల్ ఇల్మ్, బాబ్ ఫిల్ ఖసస్ హదీస్ సంఖ్య 3666)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు కూడ దైవవాణి అందినది. ఆ దైవవాణిలో కూడ అస్హాబే సుఫ్ఫాను గూర్చి గలదు.

''اَصْحَابُ الصُّفَّةِ وَمَا اَدْرَاكَ مَا اَصْحَابُ الصُّفَّةِ تَرٰی اَعْيُنَهُمْ تَفِيْضُ مِنَ الدَّمْعِ۔ يُصَلُّوْنَ عَلَيْكَ۔ رَبَّنَا اِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُّنَادِىْ لِلْاِيْمَانِ وَدَاعِيًا اِلَى اللّٰهِ وَسِرَاجًا مُّنِيْرًا۔

అనగా

సుఫ్ఫాకు చెందినవారు, సుఫ్ఫాలను గూర్చి నీకేమి తెలుసు, వారి కన్నుల వెంట కన్నీరు కారడంను నీవు చూస్తుంటావు. నీపై వారు దరూద్ పంపుదురు, మరల ఇట్లు వేడుకొందురు, ఓ మా అల్లాహ్! మేము ఒక ప్రకటణ చేయువారి ప్రకటణను విన్నాము. అతడు మమ్ము విశ్వాసం వైపు పిలుచుచుండెను. (హఖీఖతుల్ వహి రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 78)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమ కొందరి అనుచరులను గూర్చి ఈ విధమైన దైవవాణి అందినది. వారికి కూడ ఇలాంటి వారే లభించెదరు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జీవనం కొనసాగించిన అస్హాబే సుఫ్ఫా ఎంతో గొప్ప స్థాయిగలవారు, ఎంతో పటిష్టమైన విశ్వాసాన్ని కల్గి యున్నవారు, వారు చూపించినటు వంటి వినయ విధేయతలు అందరికి ఒక ఆదర్శం. నీకు అలాంటి కొందరు అనుచరులను అనుగ్రహిస్తానని అల్లాహ్ తాలా నాకు కూడ తెలిపెను.

సహి బుఖారిలో హజ్రత్ ఉత్బాబిన్ మసూద్ (రజి)ను బదర్ యుద్ధములో పాల్గొన్నటువంటి అనుచరులలో పేర్కొనడం జరిగింది. కాని అనుచరులకు చెందిన మరి కొన్ని గ్రంథాలను త్రిప్పిచూసినచో ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, అల్ అసాబ ఫిత్తమీజ్, అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ, అత్తబ్ఖాతుల్ కుబ్రా లో వారు ఒహద్ యుద్ధంతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో పాల్గొన్నట్లు గలదు. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, మిన్ అహలుల్ బదర్) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 563)(అల్ అసాబా ఫిత్తమీజ్ సంపుటి 4, పుట 366)

కాని వీరు బదర్ యుద్ధములో పాల్గొన్నట్లు పై గ్రంథాలలో ఎక్కడ పేర్కొనలేదు. కాని బుఖారి మాత్రం హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి)ను బద్రి అనుచరులలో చేర్చినారు.

హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి)ఖిలాఫత్ కాలంలో హిజ్రి 23వ సంవత్సరం మదీనాలో మృతి చెందిరి. హజ్రత్ ఉమర్ (రజి) వారి జనాజ నమాజ్ చదువించిరి. ఖాసిం బిన్ అబ్దుర్రహ్మాన్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) జనాజ నమాజ్ చదువించుటకు వారి తండ్రి కొరకు వేచి చూసిరి. చివరికి వారి తండ్రి కూడ పాల్గొనిరి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 4. పుట 238,) ( అల్ బదాయతు వన్నహార్ లి ఇబ్నే కసీర్ సంపుటి 4. భాగం 7,పుట 138)

ఇమాం జహరి ఇలా తెల్పిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) అనుబంధము మరియు ప్రస్తానం విషయంలో తమ సోదరుడు హజ్రత్ ఉత్బా కన్న చాలా వేనబడినవారిలోని వాడు కాదు. అనగా హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) చాలా ప్రారంభపు కాలపు అనుచరులలో ఒకరు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉత్బా ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) మృతి చెందినప్పుడు వారి సోదరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) కన్నులలో కన్నీరు కారెను. కొందరు వారితో మీరు కూడ ఎడుస్తున్నారా? అని అడుగగా, వీరు నా సోదరులు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో వీరు నా సోదరుడు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)ను కాకుండా మిగిలిన వారందరిలో వీరే నాకు అత్యంత ఆప్తులు. (ఉసదుల్ ఘాబా ఫిమాఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 563)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ వారి సోదరుడు హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) మరణ వార్త వినగానే వారి కన్నులలో నుండి కన్నీరు కారెను. అప్పుడు వారిట్లనిరి. ఇన్న హాజహి రహ్మతున్ జఅల్లాహు ల యమ్లికుహాబ్ను ఆదమ అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా ఇతడినిని కరుణామయుడిగా పుట్టించెను. ఆదమ్ సంతానం వారిని అదుపు చేయలేక పోయిరి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 4, పుట 381–382)

అనగా వీరి మరణం సత్యమే. ఆపై ఇలాంటి వారు సత్పురుషుల కొరకు కరుణామయుడిగానే నిలిచిపోతారు. మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) హజ్రత్ ఉత్బా బిన్ మసూద్ (రజి) మదీనాకు అమీర్గా కూడ నియమించేవారు. (అల్ అసాబా ఫిత్తమీజ్ స్సహాబ, సంపుటి 4, పుట 366)

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్(రజి). వీరు అన్సార్లకు చెందినవారు. వీరి తండ్రి పేరు హజ్రత్ సామత్ బిన్ ఖైస్. తల్లి పేరు ఖుర్రతుల్ అయిన్ బిన్త్ ఉబాదహ్. వీరు బైఅత్ అక్బా ఉలా మరియు సానియాలో పాల్గొన్నారు. వీరు అన్సార్కు చెందిన ఖజ్రజ్ వర్గపు బనూ ఔఫ్ బిన్ ఖజ్రజ్ నాయకుడి వంశానికి చెందిన వారు. ఖౌవాఖీల పేరుతో ప్రాముఖ్యతను కల్గి యుండిరి. ఖౌఖల్ అనే పేరు ఎందుకు వచ్చినదనగా, మదీనాలో ఎవరైన ఏ వ్యక్తి వద్దనైన అభయంను వేడుకున్నచో వారితో ఆ పర్వతమును నీ ఇష్టము వచ్చినట్లు అదిరోహించుము అని అనేవారు. అనగా ఇకపై నీవు అభయంలో ఉన్నావు, నీకు ఎలాంటి కష్టము కలుగదని దాని అర్థం. హజ్రత్ నుమాన్ (రజి) తాతగారు హజ్రత్ సఅల బిన్ అద్ది గారు కూడ ఖౌఖల్ అనే పేరుతో పిలవబడేవారు. అదే విధముగా ఖజ్రజ్ తెగకు చెందిన నాయకుడు ఘనమ్ బిన్ ఔఫ్ను కూడ ఖౌఖల్ అని పిలిచేవారు. అదే విధముగా హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ను కూడ ఖౌఖల్ అని పిలిచేవారు. బనూ సాలిమ్, బనూ ఘనమ్, బనూ ఔఫ్ బిన్ ఖజ్రజ్లను ఖౌవాఖిల అని పిలిచేవారు. బనూ ఔఫ్ నాయకుడు హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 158–159) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 414)

హజ్రత్ ఉబాదహ్ (రజి) మొదటి కుమారుడి పేరు వలీద్. ఇతని తల్లి పేరు జమీలా బిన్త్ సఅసఅ. వీరి రెండవ కుమారుడి పేరు ముహమ్మద్. ఇతని తల్లి పేరు ఉమ్మే హర్రామ్బిన్త్ మిల్హాన్. హజ్రత్ ఔప్ బిన్ సామత్ హజ్రత్ ఉబాదహ్కు సోదరుడు. హజ్రత్ ఔస్ (రజి) కూడ బద్రి అనుచరులలో ఒకరు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 280–281)

హజ్రత్ అబూ మర్సద్ ఘనవి (రజి) ప్రస్థానం చేసి మదీనాకు వచ్చినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబాదహ్తో సోదరభావంను ఏర్పర్చిరి. హజ్రత్ ఉబాదహ్ బదర్ యుద్ధములో, ఉహద్, ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఉబాదహ్ (రజి) హిజ్రి 34వ సంవత్సరము ఫాలస్తీన్లోని రమలా ప్రాంతములో మృతి చెందిరి. మరి కొందరు వారు బైతుల్ ముఖద్దస్లో మృతి చెందినారని,

| ఇమామ్ వాఖ్యములు | ''ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును'' (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

అక్కడే సమాధి చేయబడినారని తెల్పుతుంటారు. వారి సమాధి నేటికి కూడ గుర్తించబడుతుంది. మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉబాదహ్ (రజి) ఖుబ్రూస్ అనే ప్రాంతములో మృతి చెందిరి. హజ్రత్ ఉమర్ (రజి) వారిని ఆ ప్రాంతానికి పర్యవేక్షకునిగా పంపినారు. వారు మృతి చెందినప్పుడు వారి వయస్సు 72 సంవత్సరములు. వారు చాలా ఎత్తుగా, చాతి వెడల్పుగా చాలా అందముగా ఉండేవారు. మరి కొందరి దృష్ట్యా వారి మరణం హిజ్రి 45వ సంవత్సరములో హజ్రత్ ముఆవియా పరిపాలనలో జరిగిందని చెబుతుంటారు. మొదటి కథనము చాలా వరకు సరైనదని భావించవచ్చును. అనగా వారు హిజ్రి 35వ సంవత్సరములో ఫలస్తీన్‌లో మృతి చెందినారు. అంతేగాని హిజ్రి 45వ సంవత్సరములో కాదు. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 55-56)

హజ్రత్ ఉబాదహ్ (రజి) 181 ఉల్లేఖనములను పొందుపర్చిరి. వివిధ రకాలకు చెందిన అనేక హదీస్‌లను వారు వెల్లడించారు. అవన్ని అనుచరులు, సహ అనుచరులు, సహ సహ అనుచరుల ద్వారానే ప్రస్తావించ బడినవి. ఆ అనుచరులలో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి), హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి), హజ్రత్ మిఖ్దామ్ బిన్ మఅది కరిబ్(రజి) మొ॥ వారు గలరు. (సీరతుస్సహాబ సంపుటి 3, పుట 405)

కథకుడు ఇలా ఉల్లేఖించెను. హజ్రత్ ఉబాదహ్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొన్నారు. అక్బా రాత్రులలో ఏర్పాటు చేయబడిన నాయకులలో వీరు కూడ ఒకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల ఒక బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నప్పుడు హుజూర్ (స) ఇట్లనిరి. అల్లాహ్‌కు సాటిగా దేనిని నిలబెట్టమని, దొంగతనం చేయమని, పిల్లలను హతమార్చమని, తెలిసిగాని తెలియకుండా గాని ఇతరుపై నిందారోపణలు చేయమని, ధర్మబద్ధమైన విషయాలలో అవిధేయత చూపమని నాతో బైఅత్ చేయండి. మీలో ఎవరైన ఈ వాగ్దానంను నెరవేర్చినచో అతని ప్రతిఫలం అల్లాహ్ సన్నిధిలో గలదు. ఎవరైన ఈ చెడులలో ఏదేని చెడుకు పాల్పడినచో అందుకు ఈ భూలోకంలో శిక్షను అనుభవించినచో ఆ శిక్ష అతని పాపవిముక్తికి కారణమగును. ఒకవేళ ఎవరైన ఈ తప్పులను చేసినచో వాటిని అల్లాహ్ కప్పిపుచ్చినచో ఆ వ్యవహారం అల్లాహ్ చేతిలో ఉండును. అల్లాహ్ కోరినచో అతనిని క్షమించ వచ్చును. లేదా శిక్షించవచ్చును. కావున మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విషయాలపై బైఅత్ చేశాము. ఇది బుఖారి కథనము.

(సహి బుఖారి కితాబుల్ ఈమాన్,బాబ్ ఎలామాతుల్ ఈమాన్, హుబ్బుల్ అన్సార్, హదీస్ 18)

మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబాలో జుమా నమాజ్ చదువించిరి. జుమా నమాజ్ చదువించిన తరువాత మదీనాకు బయలు దేరుటకు తమ ఒంటెపై కూర్చిండిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దాని ముక్కుత్రాడును వదులు చేసి ఎలాంటి సూచనలు చేయకుండా మౌనంగా కూర్చిండిపోయిరి. ఆ ఒంటే కుడి ఎడమల వైపు స్వయముగా దారి వెతుకుంటూ వెళుచున్నట్లుగా వెళ్ళసాగెను. ఒకచోట నిలబడి అటు ఇటు చూస్తున్నది. ముందుకు వెళ్ళడం లేదు. ఈ దృశ్యంను చూసి బనూ సలీం ప్రజలు అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడైతే నమాజ్ సల్పినారో ఆ వీధి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విధముగా ప్రశ్నించిరి. వారిలో ఇత్బాన్ బిన్ మాలిక్. నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ మాలిక్, ఉబాదహ్ బిన్ సామత్‌లు గలరు. వారందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు మాతో పాటు ఇక్కడే నివాసం ఏర్పర్చుకోండి. ఇక్కడ ప్రజలు కూడ అధిక సంఖ్యలో ఉన్నారు, గౌరవం మరియు భద్రత కూడ లభించును. మేము పూర్తిగా మిమ్ములను గౌరవించెదము, మీకు రక్షణ కల్పించెదము. ఇక్కడే అధికముగా ముసల్మానులు ఉన్నారు. మరొక కథనములో ఇక్కడ సంపద మరియు కీర్తిప్రతిష్టలు కూడ గలవు అనే పదాలు గలవు. మా వారందరు సంపన్నులు, ధనవంతులు, మరొక కథనములో ఈ విధముగా గలదు, మీరు మా తెగలో నివాసం ఉండండి, మా సంఖ్యకూడ అధికముగానే ఉన్నది, మా వద్ద ఆయుధాలు కూడ అధికముగానే ఉన్నవి. మా వద్ద తోటలు, జీవితానికి కావలసిన అన్ని సౌకర్యాలు గలవు. అనగా మేము రక్షించగలము, ఖర్చుకూడ చేయగలము. మరల వారిట్లనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అరబ్‌లో ఎవరైన భయంతో, ఆపదలో ఒకవేళ ఎక్కడైన ఆశ్రయంను పొందాలని వచ్చినచో వారు ఇక్కడికే వస్తారు. ఆం హుజూర్ (స) వారి మాటలన్నింటిని విన్నారు, వారి కొరకు శుభం కలగాలని దుఆ చేశారు, ఆపై ఇలా అన్నారు. మీరు చేసిన విన్నపాలు, చెప్పిన మాటలు అన్ని బాగానే ఉన్నాయి. మరల ఇట్లనిరి. మీరు ఈ ఒంటెను విడిచి పెట్టుము. ఎందుకనగా ఈ రోజు ఇది దైవాదేశముతో నడుచుకొనును. ఈ రోజు ఈ ఒంటె ఎక్కడి వెళ్ళాలి?, ఎక్కడ ఆగాలి?, ఎక్కడ కూర్చోవాలి? అనే విషయాలు దేవుని ఆదేశంతోనే జరుగును. మరొక కథనములో ఈ పదాలు గలవు. హుజూర్ (స) ఇట్లనిరి. ఈ ఒంటే ఈ రోజు దైవాదేశం ప్రకారం నడుచుకొనును, కావున దానికి దారినివ్వండి, మరల చిరునవ్వు చిందిస్తూ ఇలా తెల్పిరి. మీరు తెల్పిన విషయాలకు అల్లాహ్ తాలా ప్రతిఫలమునిచ్చుగాకా!. ఆ తరువాత ఒంటే అక్కడి నుండి ముందుకు కదలింది. (సీరత్ హల్బియా భాగం 2, పుట 83, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2002)

మిసర్ విజయమును గూర్చి సిరతుస్సహాబ రచయిత ఈ విధముగా పేర్కొనెను. హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో మిసర్‌పై విజయం సాధించుటలో ఆలస్యమైనప్పుడు హజ్రత్ అమ్రూబిన్ ఆస్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి)కు సహాయం కొరకు సైన్యాన్ని పంపమని లేఖ వ్రాయడం జరిగింది. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) నాలుగువేల సైన్యాన్ని సహాయార్థం పంపిరి. వారిలో ఒక వెయ్యిసైన్యానికి సైన్యాధిపతిగా హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ నియమించబడిరి. లేఖకు సమాధానమిస్తూ ఈ సైన్యములో ఉన్నటు వంటి ప్రతి వ్యక్తి వెయ్యు మందికి సమానం ఇలా తెల్పిరి. ఈ సైన్యం మిసర్‌కు చేరుకోగానే హజ్రత్ అమ్రూ బిన్ ఆస్ (రజి) అందరిని ప్రోగు చేసి ఎంతో ఉత్సాహభరితమైన ప్రసంగంను చేసిరి. ఆపై హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ను దగ్గరకు పిలుచుకొని మీ బర్చిని ఇవ్వమని అడిగి తీసుకొనిరి. ఆ తరువాత స్వయముగా హజ్రత్ అమ్రూ బిన్ ఆస్ తమ తలపాగను ఆ బర్చిపై పెట్టి వారికి దానిని అప్పగించిరి. ఇది సైన్యాధ్యక్షుడి పతాకం అని తెల్పిరి. ఈ రోజు మీరు సైన్యాధ్యక్షులు అని ప్రకటించిరి. ఆ తరువాత దేవుని దయ వలన మొదటి దాడిలోనే మిసర్‌ను జయించారు. (సైరే సహాబ సయాద్ అన్సారి,సంపుటి 3, భాగం 2, పుట 402)

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ (రజి) డెన్మార్క్‌ను జయించిన తరువాత హిమస్ చేరుకొనిరి. అక్కడి వారు వారితో సంధి చేసుకొనిరి. ఆ తరువాత వారు హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్‌ను హిమస్ రాజ్యానికి అధికారిగా నియమించిరి. ఆ తరువాత వారు స్వయముగా హమాత్ వైపు బయలు దేరినారు. హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) తరువాత కాలంలో లాజిక్కియా వైపు వెళ్ళిరి. ఇది సిరియా దేశంలో సముద్రపు అంచున ఉన్నటు వంటి ఒక నగరం పేరు. అక్కడి వారు ముసల్మానులతో యుద్ధం చేశారు, ఆ నగరానికి ఒక పెద్ద ద్వారము గలదు. ఒక పెద్ద సంఖ్యలో

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|


దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ప్రజలు దానిని తెరుచటకు ప్రయత్నించినప్పుడే అది తెరుచుకొనును. హజ్రత్ ఉబాదహ్ (రజి) సైన్యాన్ని ఆ నగరానికి దూరంగా తీసుకవెళ్ళిరి. అక్కడ గుర్రముపై ఉన్నటు వంటి కనిపించకుండా దాచుకొని ఉండునట్లుగా త్రవ్వకాలు త్రవ్వించిరి. ముసల్మానులు ఆ గుంతలను త్రవ్వుటకు చాలా శ్రమించారు. ఈ పని పూర్తి కాగానే పగటి వేళలో వీరు తమ నగరమైన హిమస్ వైపు తిరిగి వెళ్ళుచున్నట్లుగా నటించిరి. కాని రాత్రివేళలో తాము ఏర్పాటు చేసుకున్న గుంతలలో దాక్కునేవారు. లాజిక్కియా ప్రజలు ముసల్మానులు వారి నగరాన్ని విడిచి వెళ్ళిపోయారని భావించ సాగిరి. కొన్ని రోజుల తరువాత లాజిక్కియా వారు తమ పశువులను నగరపు బయట ఉన్నటువంటి కంచలలో మేపుటకు ఆ ద్వారమును తెరిచిరి. ఒక్కసారిగా ముసల్మానులు వారిపై మెరుపు దాడి చేసిరి. ఆ దాడికి వారు చెల్లా చెదురైనారు. ముసల్మానులు వారిపై యుద్ధం చేసి , ఆ ద్వారము ద్వారా నగరంలోకి ప్రవేశించి విజయంను పొందిరి. హజ్రత్ ఉబాదహ్ (రజి) ఆ కోటలోకి ప్రవేశించి, దాని గోడలను ఎక్కి, అల్లాహ్ అక్బర్ అనే నినాదాలు చేసిరి. లాజిక్కియాలో ఉన్నటు వంటి ఒక క్రైస్తవ జాతి యసీద్ వైపు పారిపోయినది. ఆ తరువాత వారు తమ భూములపై తిరిగివచ్చుటకు అభయంను కోరిరి. చివరికి పన్నుల చెల్లింపు ఒప్పందంతో వారి భూములను వారికి అప్పగించడం జరిగింది. వారి సంపాదనలో ఒక భాగాన్ని వారు పన్నులుగా చెల్లించవలెను. ఇది ఒప్పందం. వారి ఆలయాలు వారికి అప్పగించబడ్డాయి. అనగా మీకు నచ్చిన విధముగా మీరు మీ ప్రార్థనలు చేసుకోండి అని తెల్పుచూ వారు ప్రార్థనలు చేసుకొనుటకు వారి మందిరాలను వారికి అప్పగించడం జరిగింది. ముసల్మానులు లాజిక్కియాలో హజ్రత్ ఉబాదహ్ బిన్త్ సామత్ (రజి) ఆదేశానుసారం ఒక మస్జిద్‌ను నిర్మించిరి. తరువాత కాలంలో దానిని పెంచడం జరిగింది. హజ్రత్ ఉబాదహ్(రజి) మరియు ముసల్మానులు సముద్రము అంచున ఉన్నటువంటి ఒక బలదత్ అనే నగరాన్ని కూడ జయించిరి. ఆ నగరం జబల కోటకు 6మైళ్ళ దూరంలో ఉన్నది.

హజ్రత్ ఉబాదహ్ (రజి) వారితో ఉన్నటువంటి ముసల్మానులు చాలా రాజ్యాలను జయించారు. వారే అంతర్‌తూస్ కూడ జయించిరి. ఇది కూడ సిరియాలోని సముద్రపు అంచున ఉన్నటువంటి ఒక నగరం. అలా సిరియాలో ఉన్నటువంటి లాజిక్కియా, జబల, బలదత్, అంతర్‌తూస్ నగరాలు హజ్రత్ ఉబాదహ్ (రజి) చేతిపై విజయాన్ని సాధించాయి.

(ఫుతుహే బలదాన్, పుట 83-85)

ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి)ను కొన్ని ధాన ధర్మాల పర్యవేక్షకునిగా నియమించిరి. ఆపై దేవునితో భయపడుము, పొరపాటున కూడ ప్రళయ దినమున నీభుజాలపై ఒంటే ఉండి అది అరుస్తున్నట్లుగాని, లేదా ఆవు నీ భుజాలపై ఉండి అరుస్తున్నట్లుగాని, లేదా మేక నీ భుజాలపై ఉండి అరుస్తున్నట్లుగా గాని చేసుకోకుము అని హితబోధచేసిరి. అనగా న్యాసములో అన్యాసము చేయకుము. అనగా ధానధర్మాలలో నుండి అక్రముగా వెనుకేసుకోవడం వంటివి చేయకుము. ఆ కాలంలో ధాన ధర్మాలుగా, జకాత్‌గా ఒంటెలు, ఆవులను, మేకలను, గొర్రెలను చెల్లించేవారు. కావున వాటిని అర్హులకు పంచకుండా ఉన్నను, లేకా స్వయముగా తీసుకున్నను ప్రళయ దినమున అవి మీ కొరకు భారముగా ఉండును. హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ఈ హితోపదేశం విన్న తరువాత ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యముతో అవతరించిన దేవుని ప్రమాణంగా తెల్పునదేమనగా నేను ఇద్దరు వ్యక్తులకు కూడ పర్యవేక్షకుడిగా అర్హుడిని కాను.




ఇతరుల భారమును నేను మోయలేను. కావున నన్ను పర్యవేక్షకుడిగా నియమించకుండా ఉండడమే ఉత్తమం. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అన్సార్‌లలో నుండి 5గురు వ్యక్తులు పవిత్ర ఖుర్‌ఆన్‌ను జమ చేశారు, వారి పేర్లు ఈ విధముగా ఉన్నాయి.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి), హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి), హజ్రత్ ఉబయ్యి బిన్ కాఫ్ (రజి), హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (రజి), హజ్రత్ అబూ దర్దా (రజి). (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 507, ఉబాదహ్ బిన్త్ సామత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

హజ్రత్ యజీద్ బిన్ సుఫ్యాన్ (రజి) సిరియాను జయించిన తరువాత హజ్రత్ ఉమర్ (రజి)కు సిరియా ప్రజలకు ఇస్లాం బోధనలు నేర్పించుటకు, పవిత్ర ఖుర్‌ఆన్ పఠణమును నేర్పించుటకు, ధార్మిక విషయాలను నేర్పించుటకు ఒక ముఅల్లిమ్ అవసరం గలదని ఒక లేఖ వ్రాసిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ ముఅజ్ (రజి), హజ్రత్ ఉబాదహ్ (రజి), హజ్రత్ అబూ దర్దా (రజి)లను పంపినారు. హజ్రత్ ఉబాదహ్ (రజి) వెళ్ళి ఫలస్తీన్‌లో నివాసముండిరి. జునాదహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నేను హజ్రత్ ఉబాదహ్‌ను కలుసుకొనుటకు ఫలస్తీన్‌కు వెళ్ళినప్పుడు వారు ధార్మిక పరిజ్ఞానంలో పూర్తి అవగాహనను కల్గి ఉండడంను నేను చూశాను. అనగా చాలా గొప్ప ధార్మిక పండితుడిగా వెలిసిరి.

ముసల్మానులు సిరియాను జయించినప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ ఉబాదహ్ (రజి)తో పాటు, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) మరియు హజ్రత్ అబూ దర్దా (రజి)ను అక్కడి ప్రజలకు ధార్మిక బోధనలు నేర్పించుటకు, ఖుర్‌ఆన్ కరీం పఠంను నేర్పించుటకు సిరియాకు పంపిరి. హజ్రత్ ఉబాదహ్ (రజి) హిమ్స్‌లో నివాసం ఏర్పర్చుకొనిరి. హజ్రత్ అబూ దర్దా (రజి) డెన్మార్క్‌లో నివాసం ఏర్పర్చుకొనిరి. హజ్రత్ ముఅజ్ బిన్ జబల్ (రజి) ఫలస్తీన్ వైపు వెళ్ళిరి. ఆ తరువాత కొంత కాలానికి హజ్రత్ ఉబాదహ్ (రజి) కూడ ఫలస్తీన్‌కు వెళ్ళిరి. అక్కడ అమీర్ ముఅవియాతో (రజి) ఒక వ్యవహారంలో అనగా ఒక ధార్మిక విషయంలో వ్యతిరేకించినందుకు హజ్రత్ ఉబాదహ్(రజి)ను అయిష్టపడసాగెను. ఏదో ఒక ధార్మిక విషయంలో భిన్నాభిప్రాయాలు కలిగెను. అందుకు అమీర్ ముఆవియా వారితో కఠినముగా వ్యవహరించిరి. అందుకు హజ్రత్ ఉబాదహ్ (రజి) నేను నీతో పాటు ఒకే చోట ఉండను అని తిరిగి మదీనాకు వెళ్ళిపోయిరి. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఏ కారణం చేత మీరు మదీనాకు తిరిగి వచ్చారని హజ్రత్ ఉబాదహ్(రజి)ను తెలుసుకొనగా వారు అక్కడ జరిగిన విషయాన్ని వివరించిరి. ఈ విధముగా ఫలాన విషయంలో మాకు భేదాభిప్రాయాలు వచ్చాయి. అందుకని వారు నాతో దురుసుగా వ్యవహారించారు. ఈ కారణంగానే నేను మదీనాకు తిరిగి వచ్చాను అని సమాధానమిచ్చిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) మీరు మీ ప్రాంతానికి తిరిగి వెళ్ళిపోండి, మీరుగాని మీలాంటి వారు గాని లేని ఆయా ప్రాంతాలను అల్లాహ్ నాశనం చేయును. కావున మీరు తప్పకుండా వెళ్ళగలరని ఆదేశించిరి. అనగా ధార్మిక అవగాహన గలవారు, విజ్ఞానవంతులు, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు. ఇలాంటి వారు అక్కడ తప్పకుండ ఉండవలెను. లేనిచో అది అక్కడి ప్రజల దురదృష్టమగును. అందుకోసమే మీరు తిరిగి తప్పకుండ వెళ్ళవలెను అని సూచించిరి. ఆపై అమీర్ ముఆవియాకు హజ్రత్ ఉబాదహ్(రజి)పై నీకు ఎలాంటి అధికారం లేదు



అని తిర్మాణ పత్రాన్ని కూడ పంపిరి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫత్ స్సహాబ సంపుటి 3, పుట 55, ఉబాదహ్ బిన్ సామత్ (రజి) దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003) కొన్ని విషయాలలో వీరు చెప్పినట్లుగా నడుచు కోగలరు, వీరి సలహాలు బాగుంటాయి. మొత్తానికి హ్రజత్ ఉబాదహ్ (రజి)ను గూర్చి అనేక విషయాలు గలవు. వారు స్వయముగా తెల్పిన అనేక ఉల్లేఖనములు గలవు. ఇన్షా అల్లాహ్ రాబోవు జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను. ఎందుకనగా అవి చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. సమయం కూడ ఎక్కువగా తీసుకొనును. ఈ కొద్ది పాటి సమయం చాలదు.

ఇప్పుడు నేను ఈ రోజు జనాజ నామాజ్ చదువించవలసిన ఒక క్రీ॥శే॥ని గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. వారి జనాజ కూడ ఇక్కడే ఉన్నది. వారి పేరు తాహిర్ ఆరిఫ్. వీరు చాలా కాలం వరకు ఎంతో సహనంగా అనార్యోమును ఎదుర్కొనుచూ చివరికి ఆగష్టు 26వ తేదిన మృతి చెందినారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వారు క్యాన్సర్ బాధితులు. చాలా కాలం వరకు వారు ఆ బాధను ఎంతో సహనంతో అనుభవించారు. వాస్తవానికి వీరు ఒక ప్రభుత్వ ఉద్యోగులు. చాలా ఉన్నత స్థాయి అధికారంలో ఉండేవారు. అక్కడి నుండి వారు పదవి విరమణ పొందారు. ఆ తరువాత నేను వారిని ఫజలే ఉమర్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా నియమించాను. ఈ విధముగా వారు తమ తుది శ్వాస వరకు ఫజలే ఉమర్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు, అలా ధార్మిక సేవకునిగా పేరు గాంచారు.

గౌ॥ తాహిర్ ఆరిఫ్ గారు ఫిబ్రవరి 13వ తేది 1952లో జన్మించిరి. వీరి పూర్వీకులు సియాల్కోట్‌కు చెందిన వారైనను తరువాత కాలంలో వీరు సర్గోదాలో నివాసం ఏర్పర్చుకొన్నారు. తాహిర్ ఆరిఫ్ గారి తండ్రి చౌద్రి ముహమ్మద్ యార్ గారు ముబల్లిఘ్ సిల్‌సిలా. వీరు ఇంగ్లాండ్‌లో కూడ ముబల్లిఘ్‌గా బాధ్యతలు నిర్వహించారు. మస్జిద్ లండన్‌కు ఉప ఇమాంగా ఉండేవారు. ఆ తరువాత ముహమ్మద్ యార్ గారు రబ్వాలో నాయబ్ వకీలుత్తబ్షీర్ తహ్‌రీకే జదీద్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. ఈ విధముగా మౌలాన ముహమ్మద్ యార్ ఆరిఫ్ గారు జమాఅత్‌లో అతి ప్రఖ్యాత వాదోపవాదిగా, అత్యున్నత ధార్మిక పండితులలో పరిగణింప బడేవారు. మార్చి 30, 1940లో ఏ సభలో పాకిస్తాన్‌ను ఒక దేశముగా ఆమోదించారో ఆ సభలో హ్రజత్ మౌలాన అబ్దుర్రహీమ్ నయ్యర్‌తో పాటు జమాఅత్ ప్రతినిధులుగా మౌలాన ముహమ్మద్ యార్ ఆరిఫ్‌గారు కూడ పాల్గొన్నారు. అనగా తాహిర్ ఆరిఫ్ గారి తండ్రి గారు. వారికి ఇలాంటి ఒక చారిత్రాత్మకమైన ఘట్టములో పాల్గొను భాగ్యం లభించింది. తాహిర్ ఆరిఫ్ గారి తల్లి పేరు అనాయత్ సర్య భేగం గారు. అనాయత్ సర్య భేగం గారి తాత గారైన హ్రజత్ చౌద్రి గులాం హుస్సేన్ భట్టి గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. తాహిర్ ఆరిఫ్ గారు విజ్ఞానపరమైన ఆసక్తి గలవారు. మంచి భాష పండితులు, కవి. ఎన్నో పుస్తకాలను రచించారు. వారు రచించిన పుస్తకాలలో రెండు పుస్తకాలు చాలా ప్రచుర్యంను పొందాయి. ఒకటి ఉర్దులో గలదు, రెండవది పంజాబిలో గలదు. అవే గాకుండా మరో రెండు పుస్తకాలు కూడ చాలా పేరు పొందాయి. అందులో ఒకటి “ ఆః హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం” అనే ఆంగ్ల పుస్తకము, రెండవది “పాకిస్తాన్ వివిధ దశలలో” వీరు పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎకానామిక్స్‌లో ఎం.ఏ చేసిన తరువాత ఎల్ ఎల్ బిలో డిగ్రి పొందారు. ఆ తరువాత ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండ్‌కు వచ్చారు. లండన్ ఎకానమిక్స్ స్కూల్ నుండి ఎల్ ఎల్ ఎమ్ డిగ్రిని పొందారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లండన్ యునివర్సిటి నుండి మార్క్ ఆఫ్ మెరిట్ అనే డిగ్రిని పొందారు. లండన్‌లో విద్యను పూర్తి చేసుకొని తిరిగి పాకిస్తాన్‌కు వచ్చారు. అక్కడ సి ఎస్ఎస్ పరీక్షలో ఉత్తీర్ణతను సాధించారు. ఆ తరువాత పాకిస్తాన్ సివిల్ సర్విస్‌లో భాగస్వాములైయ్యారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన పధోన్నతి పొందుతూ ఇన్స్‌పెక్టర్ జర్నల్ ఆఫ్ పోలీస్ స్థాయికి చేరుకున్నారు. మనకు వ్యతిరేకముగా చట్టం చేసిన తరువాత కూడ పాకిస్తాన్‌లో వ్యతిరేక పవనాలు ఉన్నప్పటికి కూడ వారు ఆస్థాయికి చేరుకున్నారంటే నిజానికి వారిలో అసాధారణమైన సామార్థ్యాలు ఉన్నాయి అనుటకు వారు చేరుకున్న స్థాయియే ఒక నిదర్శనం.

పాకిస్తాన్ పోలీస్ విభాగంలో కాకుండా ఎఫ్.ఐ.ఏ మరియు ఇమిగ్రేషన్ ఇంటలీజెన్స్ బ్యూరో విభాగంలో కూడ నియమితులైయ్యారు. వీరు విద్యాభ్యాసం కొరకు ఇంగ్లాండ్‌కు వచ్చినప్పుడు హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మతుల్లాహ్అలైహి ఆదేశానుసారం చౌద్రి రషీద్ గారు అహ్మదీ పిల్లల కోసం ఆంగ్లములో పుస్తకాలు వ్రాస్తున్నప్పుడు వారికి వ్రాయడంలో కూర్పు చేయడంలో కూడ ఎంతో సహకరించారు. ఆ పుస్తకాల విషయంలో కూడ చాలా గొప్ప సేవలందించారు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను క్రమం తప్పకుండా పఠించేవారు. ఏదో ఒక రచన ఎల్లప్పుడు వారి పఠనంలో ఉండేది. కేవలం చదవడమే కాకుండా వాటిలో నుండి నోట్స్‌కూడ సేకరించేవారు. తమ మిత్రులతో ఆయా అంశాలపై చర్చించేవారు. క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్ పారయణం చేసేవారు. వారి బంధువులు కూడ ఈ విషయాన్ని వ్రాయలేదు. కాని కొన్ని సందర్భాలలో నేను వారితో మాట్లాడినప్పుడు నాకు ఈ విషయం తెలిసింది కావున ప్రస్తావిస్తున్నాను. క్రమం తప్పకుండా తహాజ్జుద్ నమాజ్ కొరకు మేల్కొని తహాజ్జుద్ నమాజ్ సల్పేవారు. ఉధ్యోగం చేస్తున్న సమయంలో వీరు ఎక్కడ నియమించబడినను అక్కడ జమాఅత్‌కు సేవలందించేవారు. ఎంతో ధైర్యవంతులు. దేవుని దయ వలన వీరికి పరిజ్ఞానంకూడ గలదు. వీరి మేధస్సు కూడ చురుకుగా గలదు. అందుకే ధార్మిక మరియు ప్రాపంచిక విషయాల అవగాహన అధికముగా గలదు. కావున తమ విషయంలో మరియు జమాఅత్ విషయంలో కూడ చాలా మంచి సలహాలు ఎంచుకునేవారు, ఇచ్చేవారు. ఖిలాఫత్ అహ్మదియ్య పట్ల చాలా పౌరుషం గలవారు. ఒక స్వచ్ఛమైన ధైర్యవంతులైన అహ్మదీయులు. జీవితమంతయు ఖిలాఫతే అహ్మదియ్యకు కలం సహాయకులుగా నిలుచుటకు ప్రయత్నించారు. విధేయత గల ధార్మిక సేవకునిగా కూడ నిరూపించుకున్నారు. ఈ ప్రయత్నంలో అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో సఫలీకృతుడిని చేసెను. స్కూల్ మరియు కాలేజ్‌లో వీరు నా సహవిద్యార్థి. బాల్యం నుండి కాలేజి నుండి నాకు వారితో చాలా పరిచయం గలదు. ఆ కాలంలోనే వీరు విద్యను నేర్చుకోవాలనే కుతుహలంగా ఉండేవారు. మంచి వాఖ్యాత కూడ. కాలేజి డిబేట్‌లలో పాల్గొనేవారు. మంచి ఉపన్యాసకులు , ఆ కాలంలో కూడ ధార్మిక అంశాలపై చాలా బాగా ఉపన్యసించేవారు. జమాఅత్ సభ్యుల ను మరియు సేవకులను చాలా గౌరవించేవారు. ఇవియే గాకుండా అహ్మదీ మిత్రులకు న్యాయబద్ధమైన సహాయంను అందించుటలో ఎల్లప్పుడు ముందుండేవారు. చాలా గొప్ప స్థాయిలో ఉండే వారు. అహ్మదీయులకు సాధ్యమైనంత వరకు సహకరించ గలిగారు.

ఫజలే ఉమర్ ఫౌండేషన్‌లో వీరు 2014 నుండి సేవలు ప్రారంభించారు. ఆ సమయంలో నేను వీరిని ఫజే ఉమర్ ఫౌండేన్‌కు డైరెక్టర్‌గా నియమించాను. ఆ తరువాత 2017లో చౌద్రి హమీద్ నస్రుల్లాహ్ ఖాన్ గారి మరణం తరువాత ఫజలే ఉమర్ ఫౌండేషన్‌కు అధ్యక్షులుగా నియమించాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను ముందుగా పేర్కొన్నట్లుగా వీరు తమ తుది శ్వాస వరకు ఫజలే ఉమర్ ఫౌండేషన్‌కు సదర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే వచ్చారు. అనగా వారు వైద్యం కొరకు ఇంగ్లాండ్‌కు వచ్చే అంత వరకు. మూడు నాలుగా మాసాల ముందు వరకు వారు ఎంతో కృషితో ఫజలే ఉమర్ ఫౌండేషన్‌కు సేవలందించారు. సమావేశాలన్నింటిలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు. వీరి సమయంలో కూడ ఈ ఫౌండేషన్ సేవలు విస్తృతస్థాయిలో విస్తరించాయి. వీరి కుటుంబ సభ్యులలో వీరి భార్య ఉనీసా తాహిర గారు, అస్ఫనంద్ లేదా ఆరిఫ్ గారు, ముగ్గురు కుమార్తేలు తయ్యాబా ఆరిఫ్, ఔజ్ మరియు బినా తాహిర్ ఆరిఫ్‌లు గలరు. వారి కుమార్తే తయ్యాబా తాహిర్ ఆరిఫ్ గారు ఈ విధముగా వ్రాసారు. మా నానా గారైన తాహిర్ ఆరిఫ్ గారికి అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో ప్రాపంచిక పరంగా ఎన్నో విజయాలను చేకూర్చేను. అయినా కూడ వారు ఎంతో ధైర్య సహసాలతో అహ్మదియ్యత్ లక్ష్యముకు ఎల్లప్పుడు ప్రాధాన్యతనిచ్చేవారు. ఎంతో నమ్మకమైన, విశ్వాసభరితమైన అధికారిగా సేవలందించారు. ధార్మికతకు ప్రాధాన్యతనిచ్చేవారు, అల్లాహ్‌పై పూర్తి విశ్వాసాన్ని కల్గియుండేవారు. న్యాయబద్ధత గలవారు, కవి, రచయిత. పటిష్ట నిర్వహాన

గలవారు. ఉపాధ్యాయులు. ధార్మిక పరిజ్ఞానం గలవారు, ఒక బాధ్యత గల భర్త, ఎంతో కరుణా స్వభావం గల తండ్రి, అన్నింటిని మించి అల్లాహ్‌ను మరియు అతని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అమితముగా ప్రేమించేవవారు. మా తల్లిగారు ఇట్లనిరి. ఎల్లప్పుడు మృదు స్వభావం గలవారు, అందరికి న్యాయం చేకూర్చేవారు, చిన్నలకు పెద్దలకు, పేదవారికి ధనవంతులకు చేసిన వాగ్దానాలను  నెరవేర్చేవారు, వారితో ఎంతో మర్యాదగా వ్యవహరించేవారు. కొందరు బంధువులు వారిపై గల అభిమానంతో వ్రాస్తుంటారు. కాని వీరిని గూర్చి నాకు  స్వయముగా తెలుసు. కావున ఇక్కడ పేర్కొన్న లక్షణాలన్ని భావ్యమైనవే.

ముబారక్ సిద్దీఖ్ గారు ఈ విధముగా వ్రాశారు, తాహిర్ ఆరిప్ గారి స్వభావంలో వినయ విధేయతలు అధికముగా గలవు, వర్తమాన ఖలీఫా పట్ల చాలా అభిమానంను కల్గి ఉండేవారు, విధేయతను ప్రదర్శించేవారు, ఎంతో గొప్ప కవి. భాష ప్రజ్ఞానం గలవారు, మీకు నచ్చిన ఒక పద్యపు పంక్తి వినిపించుము అని నేను వారిని ఒకసారిగా కోరగా వారు ఖిలాఫత్ పట్ల గల అభిమానపు పంక్తిని వినిపించిరి.

آقا ترا غلام ترے پاس ہو کبھی    قدموں میں لوٹ جائے بدن گھاس ہو کبھی

మరల వారిట్లనిరి ఒక రోజు కవి సమ్మేళన సందర్భమున వారితో ఇలా అన్నాను. తాహిర్ గారు! అల్లాహ్ తాలా ప్రతి అహ్మదీయుడికి ఏదో ఒక విధముగా గొప్పగానే అనుగ్రహించినాడు. మీకు పోలీస్ శాఖలో అత్యున్నత స్థాయిని అందించినాడు. నేను ఈ మాటలు పలుకుతుండగానే వారు నాతో అన్నింటిని మించి నాకు అహ్మదియ్యత్‌ను అనుగ్రహించాడు అని సమాధానమిచ్చిరి. ఆ తరువాత వారు నాతో చదువుకున్న విషయాన్ని కూడ ప్రస్తావించారు. అనగా నేను ఖలీఫా గారి సహవిధ్యార్ధి భాగ్యమును కూడ పొందాను అని తెల్పినారు. ఇది కూడ నాకు ఒక గొప్ప గౌరవం. వారి తండ్రి గారైన ముహమ్మద్ యార్ గారు వారిని విద్యాభ్యాసం చేయించడం కొరకు రబ్వాకు పంపినారు. ఆ తరువాత కాలేజ్‌కు కూడ పంపినారు. కొన్ని రోజుల తరువాత మన కాలేజ్ కూడ జాతీయకృతం చేయడం వలన వారిని హాస్టల్‌లో కాకుండా వారి తండ్రిగారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మాహుల్లాహ్ గారికి మంచి అనుబంధము ఉన్నందున తాహిర్ ఆరిఫ్ గారిని దారుజ్జియాఫత్‌లో  ఉండుటకు అనుమతి నిచ్చిరి. అక్కడే ఉంటూ వారు తమ విద్యను పూర్తి చేశారు. విధ్యార్ధి దశలో నిర్మోహమాటంలో అనేక వాఖ్యలు చోటు చేసుకుంటాయి. హాస్యం కూడ చేసుకుంటారు, కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాతాలా నన్ను పాకిస్తాన్‌కు నాజిర్ ఆలాగా నియమించినప్పుడు వారు నాతో చాలా మర్యాదగా వ్యవహరించడం ప్రారంభించారు, ఆ తరువాత ఖిలాఫత్ వలన వారిలో ఇంకా వినయం, స్వచ్ఛత, విధేయతలు పెరిగిపోయాయి.

అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా!, వారిని కరణించుగాకా!, వారి సంతానంకు కూడ పూర్తి విశ్వసనీయతతో ఖిలాఫత్ పట్ల విధేయతను ప్రదర్శించు భాగ్యము కల్పించుగాకా!, వారి మిత్రులు, బంధువులు, స్నేహితులు అందరు ఈ విషయాలనే వ్రాసారు. వారు చాలా మృదు స్వభావికులు. విధేయత గలవారు, విజ్ఞాన వేత్తలు.

నమాజ్ తరువాత నేను వారి జనాజ నమాజ్‌ను చదువించెదను. జుమా తరువాత నేను బయటికి వెళ్ళి జనాజ నమాజ్ చదువించెదను. మీరు ఇక్కడే చదువగలరు.

**ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు  ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి  లాభము ఘడించుటకు భాగ్యము  కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

(2వ పేజి తరువాత చదువుము)

మనము వీటికి ఎంతటి ప్రాముఖ్యతను ఇవ్వవలెను, వాటిని పరస్పరం ఏ విధముగా జోడించవలెను అనునది కేవలం మన ఆలోచనలలోని వ్యత్యాసం మాత్రమే,  ఇతర ధర్మములు నిర్జీవమగుచున్నవి.  వాటిని పరస్పరము జోడించునది కేవలం ఇస్లాం మాత్రమే. కాని ముస్లిములు ధర్మ వాస్తవికతను సరిగ్గా అర్థము చేసుకోలేక తప్పుడు దారిని అనుసరించుచు సద్గుణాలకు చెందిన విషయాలను, ప్రాపంచిక విషయాలను ధర్మముతో జోడించి ధర్మమును అందముగా తీర్చిదిద్ది, ధర్మము వైపు  ఇతరులను ఆకర్షించే బదులు ధర్మము నుండి దూరము చేయుటకు కారకులగుచున్నారు. నమాజ్‌లు, ఉపవాసాలను విడనాడి ఆచారములు, ప్రాపంచిక అవసరాలను అనగా సంస్థల నియామకం, సభల నిర్వాహణనే మా దృష్టిలో ఇస్లాంలోని భాగాస్వామ్యాలని వాటిలో పాల్గొనని వారు అవిశ్వాసులని, మార్గ భ్రష్టులని సహజంగా ఉలమాలు ప్రకటనలు చేయుచుచుందురు.

నేడు వీటినే మనము ముస్లిం దేశాలలో వీక్షించుచున్నాము. అంతేగాక ఈ అంశం అవిశ్వాసులు, మార్గ బ్రష్టుల నుండి ముందడుగు వేయుచు యుద్ధములకు కూడ దారితీయును. అన్ని వర్గాల వారి ఫత్వాలు కలవు. అందుకే వివిధ ఉగ్రవాద సంస్థలు తమ కల్పిత ఇస్లాంను ఇతరులపై రుద్దుటకు తమ ప్రవర్తనల, బూటకపు చట్టములు రచించి, రక్తపాతమునకు పాల్పడుచున్నారు. యమన్‌లో, ఇరాక్‌లో, అఫ్ఘానిస్థాన్‌లో, పాకిస్థాన్‌లో ధర్మము పేరున చేసిన వారి స్వీయ చట్టాలే వారిని బలి తీసుకొంటున్నాయి. యమన్ మరియు ఇరాక్‌లో ఏ ఏ ప్రఖ్యాతి గాంచిన ఇస్లామి ప్రభుత్వాలున్నాయో అచటి నుండి ఒక ఫ్రెంచ్ జర్నలిస్ట్ కొన్ని రోజుల నివాసం తదపరి రావడం జరిగినది. నేను గతంలో కూడ ఈ విషయంను తెలియపర్చితిని. అతను అచట కొన్ని సన్నివేశాలు చూసి, వారి ఆచరణలను తిలకించి, వారి చట్టాలను చూసి, అతనికి గల ఇస్లామి జ్ఞానం, ఖుర్‌ఆన్  మరియు హదీస్ విద్యను అనుసరించి అచటి నివాసులను మీరు చేయుచున్న పనులు ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లకు భిన్నంగా ఉన్నాయని ప్రశ్నించగా అచటి పేరుగాంచిన ప్రభుత్వ అధికారులు, సంస్థల నాయకులు, మొదలగువారు మాకు ఖుర్‌ఆన్, హదీస్‌ల పరిజ్ఞానం లేదు కాని మా చట్టం మాత్రము ఇదే,  దీనిని అనుసరించే మేము నడుచుకొంటాము. అని సమాధానం ఇవ్వడం జరిగినది. ఈ విధముగా వారు ఇస్లాంనకు భగం కల్గించుచున్నారు.

యమన్‌లో జరుగుచున్న దాడులకు కారణం తమ ఇష్టానుసారం తీసుకున్న నిర్ణయాలకు మతము రంగు రుద్ది అమాయకులపై వైమానిక దాడులు చేయుటయే. మొదటి వర్గం తప్పిదంలో ఉండగా, రెండవ వర్గం కూడ తప్పిదంలో పడిపోయినదనుట సరైనదే. కాని అన్యాయంగా అమాయకులను బలి తీసుకోవడం దానికి సరైన పరిష్కారం కాదు. ఒక వేళ మనము ఇస్లాం చరిత్రను పరిశీలించినచో మన ముందుకు వచ్చు ఫలితం, నేడు జరుగుచున్నది కూడ ఇదే ఫలాన మౌలానా గారి సిద్దాంతము వేరు, ఫలానా ఆలిమ్ గారి సిద్దాంతం వేరు. అనగా ప్రతి ఒక్క మౌలానా, ఆలిమ్ తమ తమ  సిద్ధాంతాలను వేరు వేరుగా రూపొందించుకున్నారు. ఈ విధముగా ఇస్లాంనకు మరియు వీరు ఆచరించుచున్న ఇస్లాంనకు ఎలాంటి సంబంధము లేకుండా పోయినది. అందుకే ఈ ఉలమాలను, ఫత్వా జారి చేయు ముఫ్తీలను అనుసరించి అధిక ముస్లిములు కూడ ఇస్లాంనకు దూరమైనారు. ఆధ్యాత్మికత మరియు  ధర్మము పేరున ఏమి జరుగుతుందో ఎవరికి అంతు చిక్కటం లేదు.

దీనికి భిన్నంగా మరో వైపు హేతువాదులు, పాశ్చత్య దేశస్థులు ఆధ్యాత్మికతను, సద్గుణములను ప్రాపంచిక భాగాలుగానే నిర్ధారించుటకు ప్రయత్నించు చున్నారు.  ఉదా॥ దైవవాణిపై చర్చించినట్లయితే అది కేవలం మానవుని  ఆచరణలోని ఒక భాగముగా పేర్కొనుచున్నారు. ఒక వేళ సద్గుణాలపై చర్చినట్లయితే వాటి వలన మానవునికి ప్రాపంచిక ప్రయోజనం కలుగును. కనుక సద్గుణాలు కూడ ప్రపంచపు భాగమేనని పేర్కొనుచున్నారు. ఒక వేళ ధర్మమును గూర్చి మాట్లడినచో నిరక్షరాసులు, నామ మాత్రపు విధ్యనభ్యసించిన వారు

దీని సహాయంతో కొన్ని తప్పుల నుండి తమను తాము రక్షించుకొనుటకు ఉపయోగించుకునే సాధనమని వాదించుచున్నారు. అనగా ఒక వేళ ధర్మము పేరుపైన ప్రజలకు ఏమైన న్యాయం చేకూరుతుందా అని చూసినట్లయితే ధర్మపు భయం వలన అది కేవలం కొంత వరకు సద్గుణాలను నేర్పుతుంది. అది కూడ సరైన ధర్మమును ఎంచుకున్నచో సాధ్యమగును. కాని ఎవరైతే సద్గుణాలను కలిగియున్నారో వారికి ధర్మమును స్వీకరించవలసిన అవసరం ఏమిటి ? అనునదే వారి చివరి వాదన.

కాని క్షుణ్ణంగా పరిశీలించినచో ప్రాపంచికము, సద్గుణము, ధర్మములు ఎంతటి సామీప్యమును కలిగియున్నవనగా ఒక సాధారణ మానవుడు ఒక దాని హద్దు ఎక్కడ ప్రారంభమగుచున్నదో, ఎక్కడ ముగియుచున్నదో తెలుసుకోవడం చాలా కష్టమని తెలియుచున్నది. దీనిని అర్థము చేసుకొనుటకు మనము ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితమును గమనించవలెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక సంస్కర్త, ప్రవర్తనల సంస్కర్త, ఆధ్యాత్మిక సంస్కర్తగా కూడ నిల్చిరి. వారి (సల్లల్లాహు అలైహి వసల్లం ) పవిత్ర జీవితములో ఇవన్నియు కలిగియుండెను. ఒక వైపు **అద్దుఆ ఉ ముఖ్ఖల్ ఇబాదతి** (దుఆ ప్రార్ధనకు మూలము) అన్నచో మరో వైపు ఆధ్యాత్మిక పరిపూర్ణతకు కూడ ప్రాధాన్యతనిచ్చేవారు. కేవలం నమాజ్ సల్పగానే బాధ్యత తీరిపోయినది అనునట్లుగా కాకుండ దాని ఉన్నత శిఖరాన్ని కూడ చేరుకొనవలెను. ఆధ్యాత్మికతను పెంపొందించుకొనవలెను. దుఆ యెక్క అనుబంధం అల్లాహ్ మరియు భక్తుని మధ్యలో తల్లికుమారుల వలే ఉండును. దుఆ యెక్క అర్థం సహాయం కోరడం. సహాయం ఆశించు వ్యక్తి ఎవరైన తనకు సహాయం చేయునని నమ్మకం కలిగినప్పుడే సహాయం కోరుకుంటాడు. ఎవ్వరు కూడ శత్రువుల నుండి సహాయాన్ని ఆశించరు. ఎప్పుడైతే మనము దుఆ చేయుదుమో, లేదా చేయలనుకుంటామో అప్పుడు మన దృష్టి వీటిని పరిక్షించుకొనవలెను.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ప్రకారం దుఆలో మూడు విషయములు తప్పక యుండవలెను. ఒకటి నా దుఆ ఆమోదించబడునని హృదయములో నమ్మకముండవలెను. రెండవది నేను యాచించుచున్న అస్థిత్వంలో సహాయము చేయు శక్తి గలదని నమ్మకముండవలెను. మూడవది సహజ ఆకర్షణ, అనురాగము. (అనగా అల్లాహ్ తాలా వైపు, లేదా ఏవరినైతే ఇష్టపడుచున్నారో వారివైపు) ఈ ఆకర్షణ మానవున్ని ఇతరుల ఇష్టాల నుండి తమ ఇష్టసఖి వైపు మరల్చునటువంటి స్వభావం కలిగి ఉండాలి, ప్రారంభపు రెండు విజ్ఞానాంశాలే. నేను ఎవరినైతే సహాయమును కోరుచున్నానో వారు సహాయం చేస్తారని ఒక వేళ నమ్మకమే లేనట్లయితే లేదా నేను ఎవరినైతే సహాయంను ఆర్జించుచున్నానో వారికి సహాయం చేయు శక్తి ఉన్నదనే విశ్వాసమే లేనట్లయితే అలాంటి వారిని సహాయం ఆర్జించడం మూర్ఖత్వం అవుతుంది. అట్టి స్థితిలో దుఆ వృధా అవుతుంది. మూడవ విషయం ఏమనగా సహజత్వం, లేదా ఇతరుల నుండి దృష్టి మరల్చి కేవలం ప్రేమించే వారి వైపే శ్రద్ద చూపే సహజమైన ప్రేమ కావలెను. ఇందుకోసం తల్లి, పిల్లల ఉదాహరణలు పైన తెల్పినట్లు గలవు. పిల్లలకు తల్లితో సహజమైన అనుంబంధముండును, ఆమెలో సహాయపు శక్తి యున్నను, లేకున్నను సహాయమునకు తల్లినే పిలుచెదరు. సముద్రంలో మునిగిపోయే బిడ్డ కూడ తల్లికి ఈత రాదని తెలిసినను తల్లి దగ్గరున్నచో తల్లినే పిలుచును. మరొకరిని పిలువడు. ఇదొక సహజ బంధము. దీనిని గురించి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం **అద్దుఆ ఉ ముఖ్ఖల్ ఇబాదతి** అనిరి. అనగా దుఆ లేనిచో మానవ విశ్వాసము పూర్తి కాదు. కావున ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు దేవుని, మానవుని మధ్య గల బంధమును తల్లి బిడ్డల బంధమనిరి. అందుకే మీరు కనులు మూసుకొని అతనివైపు వెళ్ళుము, అతని వైపే పరుగెత్తుము.

రెండవ విషయము ప్రవర్తనలు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో అతి సూక్ష్మమైన ప్రవర్తన విషయములు గలవు. అతిసూక్ష్మదృష్టితో చూసేవారు కూడ వాటిని అర్థము చేసుకోలేరు. వాటి వరకు చేరుటకు, వాటిని ఆర్థం చేసుకొనుటకు వారి మార్గదర్శనము తప్పనిసరిగా కావలెను.

ఉదా॥ భార్యలతో సత్ప్రవర్తనతో మరియు అనురాగముతో వ్యవహరించుట. గృహ పరిసరాలను సంతోషకరముగా ఉంచుటకు ఇవి తప్పనిసరిగా అవసరం. ప్రాథిమిక లక్షణాలలో ఇది ఒకటి. భార్యల విషయంలో వారు సల్లల్లాహు అలైహివసల్లం ఎలాంటి జాగ్రత్తలు తీసుకొనేవారో ఈ సన్నివేశాల ద్వారా తెలుస్తుంది. వారి గూర్చి ఇలా వ్రాయబడినది. ఎప్పుడైన వారి శ్రీమతులలో ఎవరైన ఏదైన పాత్రతో మంచి నీరు త్రాగినచో వారు కూడ మంచినీరు త్రాగవలసినచో వారి శ్రీమతి ఎచట నోటిని ఉంచి నీరు త్రాగినదో వారు కూడ అచటనే నోటిని ఉంచి నీళ్ళు త్రాగేవారు. ఇది చాలా చిన్న విషయమే కాని దీని ద్వారా తెలుయు విషయం ఏమనగా మానవుని ప్రేమ కేవలం పెద్ద, పెద్ద విషయాల ద్వారానే కాక చిన్న చిన్న విషయాల ద్వారా కూడ తెలియపర్చవచ్చును. వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమును చదివినచో ప్రవర్తనల పెద్ద పెద్ద సమస్యలలో కూడ వారు ఎటువంటి బోధన, ఎటువంటి ఉదాహరణ చూపిరనగా వారు జీవితాంతం ప్రవర్తనలనే చదివి, ప్రవర్తనలనే బోధించిరని తెలియవచ్చును. మానవజాతుల మధ్య సంబంధాలు, బంధువుల మధ్య గల సంబంధాలు, వ్యక్తిగత ప్రవర్తనల వివరములు, అసత్యము, అనుమానము, మోసము నుండి దూరముండు విషయాలలో కూడ వారి ఆదర్శము, సంపూర్ణ బోధన గలదు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపిన ఆదర్శమును మరొకరు పాతిక జీవితములు పొంది కూడ చూపలేరు.

మూడవ విషయము ప్రాపంచికము. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయములో కూడ మనకు మార్గదర్శనమును చూపినారు. అనగా సామాజిక జీవితములో విశాల రహదారుల, స్వచ్ఛమైన నీటి ఏర్పాట్లు, నగరములు, నూతన జనావాసములు ఏర్పాటు చేయుటకు పెద్ద పెద్ద ఇంజనీర్లు ఆలోచించుదురు, కాని వారు ఈ ఆంశంలో కూడ మనకు మార్గదర్శనము చేసిరి. రహదారుల పరిశు భ్రత వైపు మన దృష్టిని మరల్చిరి. గృహములను విశాలముగా, గాలి వచ్చే విధముగా నిర్మించుకొనమని మనకు తెలియపరిచిరి. సర్వ ప్రాపంచిక విషయముల వైపు వారు మనకు మార్గదర్శనం చేసిరి. ప్రభుత్వ, నాగరిక, సామాజిక, వ్యాపార, కర్మాగార విషయములలో అన్ని రంగాలలో మనకు మార్గదర్శనము చేసిరి. వీటిని గురించి చాలా వివరములు వారి జీవితములో మనకు కనిపించును.

ఉదా॥ వారిని గూర్చిన ఒక సంఘటన ఇలా ప్రస్తావించబడినది. కొందరు భూస్వాములు వారి వారి ఖర్జూర తోటలలో ఆడ, మగ ఖర్జూర చెట్ల పుప్పడిని కలుపసాగిరి. ( ఖర్జూర చెట్లు ఆడ, మగవి వేరు వేరుగా ఉంటాయు) అచటి నుండి ప్రవక్త గారు వెళ్ళుచు అలా వాటిని కలప వలసిన అవసరం ఏమిటి ? గాలికి ఆ ఆడ, మగ రెండు పరస్పరం


**ప్రవచనములు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

కలుసుకొంటాయి కదా! అని సలహా ఇచ్చిరి. ఈ సలహా పై రైతులు ఆ సంవత్సరం లేదా తదుపరి సంవత్సరం వాటిని కలపడం వదిలివేసిరి. దాని వలన దిగుబడి చాలా తక్కువగా వచ్చెను. ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారు ఇందుకు కారణం తెలుసుకొనగా రైతులు ఓ రసూలుల్లా! మీరే వాటిని కలపవలసిన అవసరంలేదని తెల్పిరనిరి. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారు నేను ఆదేశించ లేదు కదా ఈ ప్రాపంచిక వ్యవహారాలలో మీరు నాకన్న అధికముగా తెలిసిన వారేకదా! అని సెలువిచ్చిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇలా తెల్పిరి. ఇచట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ చర్యలను ధార్మికం నుండి వేరు చెసిరి. వారి నోటి ద్వారా అల్లాహ్ మరియు ప్రవక్తల ఆదేశాలను ఉచ్చరించబడినను, వారు అల్లాహ్ యొక్క ప్రవక్త అయినప్పటికిని ప్రపంచమును ప్రపంచ చర్యలుగా భావించి ఈ విషయంలో మీరు నాకన్న అధికంగా తెలిసిన వారు అనిరి. కాని నేటి మౌల్వీలు వారి నోటి ద్వారా వారి అంతర్గత మాటలు వెలువడినను వాటిని అనుసరించనిచో ఇస్లాం ధర్మము నుండి బహిష్కరణ, మరియు అవిశ్వాసులు, మార్గ భ్రష్టులు అనే ఫత్వాలను తెరపైకి తెస్తారు.

రెండవ వైపు ఈ పాశ్చాత్య లేదా ప్రగతి సాధించిన వర్గముల వారున్నారు. వారి దృష్టిలో ధర్మమును నమ్మవలసిన అవసరము లేకున్నను, ధర్మ బోధనల మీద గౌరవము లేకున్నను, ప్రవర్తనల పట్ల గౌరవము లేకున్నను, వారు ప్రతి విషయమును ప్రాపంచికమందురు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ప్రకారం వారి విజ్ఞానులు ఇట్లందురు. దేవుడు మానవున్ని ఎలా పుట్టించెనను ప్రశ్న కాదు, మానవుడు దేవున్ని ఎలా పుట్టించెనను ప్రశ్న నేటి కాలములో ఉత్పన్నమగును. అల్లాహ్ క్షమించుగాక! వారి దృష్టిలో దైవమును మానవుడు సృష్టించాడనే ఆలోచన గలదు. ఒక వేళ దేవుని అస్థిత్వం ఉన్నదని నిర్ధారణ అయినచో అది మానవ మేధస్సు యొక్క అభివృద్ధిగానే భావించబడుచున్నది. అంతకు మించి మరొకటి లేదు. వారి దృష్టిలో మానవుడు ఒక మంచి ఆదర్శవంతుడి అన్వేషణలో ఉండగా వారికి మానవునిలో వారి ఆలోచనలకు అనుగుణమైనటు వంటి ఆదర్శవంతుడు లభించకపోవడంతో వారు మానవులకు అతీతమైన ఒక రూపాన్ని ఏర్పర్చుకొనిరి. ఉహాగానాలలో ఒకరూపాన్ని కల్పించుకొనిరి. ఆ రూపాన్ని శిల్పించడంలో ప్రధమముగా వారు సఫలీకృతులు కాకపోవడం వలన క్రమ క్రమంగా ఆలోచించుకుంటు చాలా వృద్ది సాధించి ఒక పరిపూర్ణమైన రూపాన్ని శిల్పించడం జరిగినది. ఆ శిల్పానికే దైవమని నామకరణం చేయడమైనది. ఇది ఆ కాలపు తత్వవేత్తల దృష్టిలో గల దేవుని చరిత్ర. నేడు కూడ చాలా జనులు దీనినే చరిత్రగా చెప్పుకోవడం జరుగుతుంది.

ఈ విధముగా వారు దేవున్ని కూడ ప్రపంచపు సృష్టిగా నిర్ధారించారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ తెల్పడం జరిగినది.

నాటి తత్వవేత్తలు స్వయంప్రతిపత్తిన దైవాన్ని సృష్టించుకొన్నారు. అంతేగాక వారు రూపకల్పన చేసుకున్న దైవంపై విశ్వాసాన్ని పెంచుకున్నారు. కాని తదుపరి తత్వవేత్తలు, లేదా అభివృద్ధి చెందిన వారు ఇలాంటి ప్రపంచిక దైవము వలన నెమ్మ నెమ్మదిగా ధర్మము నుండి దూరమైనారు. నేడు ఈ ఆలోచనల వల్లనే దేవుడు ఒక విగ్రహంగా మారాడు. నేటి తత్వవేత్తలు నాస్తికము వైపు అడుగు వేయుచు విద్యా, ముందు చూపు పేరిట పాశ్చాత్య దేశపు అధిక ప్రజలు దైవ ఉనికినే నిరాకరించుచున్నారు. ప్రవర్తనలను, ప్రాపపంచిక ప్రగతినే సర్వముగా భావించుచున్నారు. ఈ నాస్తికుల ఆలోచనలను నేడు మౌల్వీలు మరింత పెంచుచున్నారు. ప్రతి దానిని ధర్మ భాగముగా చేసి విచిత్ర మూర్ఖత్వమును వ్యాపింప చేయుచున్నారు. ఈ విధముగా మనము చూచినచో నేటి మౌల్వీలు కూడ తప్పిదములో యున్నారు. ధర్మమును ప్రాపంచికముగా భావించేవారు కూడ తప్పిదములో యున్నారు.

అహ్మదీయులైన మనము అదృష్టవంతులము. హజ్రత్ మసీహ్ మౌవుద్ అలైహిస్సలాం ఈ విషయముల నుండి మనందరిని రక్షించి వాస్తవమును అర్థము చేసుకొనుటకు మనకు మార్గదర్శనము చూపినారు. వారిట్లనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం విషయాలన్నింటి వాస్తవములను తెలిపిరి. ప్రతి విషయములో మధ్యే మార్గమును అవలంభించి దాని హక్కులను చెల్లించుట ధర్మమనిరి. ఇదే వాస్తవమైన ధర్మము. వారు మరల ఇలా తెల్పిరి. ప్రార్థన చాలా అవసరమే. కాని మానవ జన్మ ఉద్దేశములో **"వలి నఫ్సిక హక్కున్, వలి జౌజిక హక్కున్, వలి జారిక హక్కున్"** ఉన్నది. అనగా నీ మనసుకు నీ పై హక్కు గలదు, నీ భార్యకు నీపై హక్కు గలదు, నీ పొరుగు వారికి నీపై హక్కు గలదు. వీటిని పొందుటకు మనము మూడు రకాల మార్గములను అవలంభించవలసి యుండును. మొదటి విషయము దుఆ, అల్లాహ్ వైపు మొకరిల్లుట. రెండవ విషయము మానసిక కోరికలను, భావాలను అదుపు చేసుకొనుట, మానవ మనస్సును గమనించుట. మూడవ విషయము తన కార్యము, వృత్తిలో నిజాయితితో వ్యవహరించుట. ప్రాపంచిక, సామాన్య విజ్ఞాన విద్యను నేర్చుకొనుట కూడ అనివార్యము.

ఒక వేళ మనము గమనించినచో మనస్సు హక్కును నెరవేర్చుటకు దుఆ, అల్లాహ్ తాలా తో అనుబంధమును తప్పనిసరిగా పెంచుకొనవలెను. మనోవాంఛలపై ఆధిపత్యంను సాధించుట తప్పనిసరి. మనోభావాలే కొన్ని సంధర్భాలలో అదుపు తప్పడం వలన మనపై గల మన మనస్సు హక్కులను నెరవేర్చలేని స్థితి ఏర్పడును. లేదా మన మనస్సును బాధించు వారమగుదుము. మనం విజ్ఞానాన్ని పెంచుకొని, వృత్తి ధర్మాన్ని పాటించి, మన జీవితపు ఆధ్యాత్మిక, ప్రవర్తనల, ఆదాయపు స్థితిగతులను మెరుగుపర్చుకోగలము. ఇదే విధంగా తమ కుటుంబ సభ్యుల బాధ్యతలను నెరవేర్చుటకు, మనోభావాలను అనుచుటకు, ప్రాపంచిక అవసరాలను తీర్చుకొనుటకు కూడ దుఆ ఉపయోగపడును. అదేవిధంగా మన చుట్టు ప్రక్కల వారి హక్కులను కూడ నెరవేర్చవలసిన బాధ్యత కూడ మనపైనే గలదు. అనగా సమాజపు హక్కు కూడ మనము వారికొరకు దుఆ చేసినప్పుడే వారి హక్కుగా పూర్తి అగును. వారి మనస్తత్వమును గ్రహించి వారికనుగుణంగానే ధార్మిక సందేశమును అందించవలెను. అందించాలి కూడ. ధర్మమును గూర్చి తెలియజేయుట కూడ వారి హక్కుయే. అంతేగాక విజ్ఞాన పరంగా అభివృద్ది చెందుతు, వృత్తి బాధ్యతలను నెరవేర్చుతు, అందరం కలసికట్టుగా దేశ పురోగతిలో భాగసామ్యం కావలెయును. అప్పుడే తోటివారి హక్కులను, సమాజ హక్కులను నెరవేర్చిన వారమగుదుము. ఈ విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతలను నెరవేర్చినచో ఆ సమాజం ఆధ్యాత్మికంగా, ప్రవర్తనల పరంగా, ప్రపంచ పరంగా అభివృద్ధి చెంది ఒక చక్కటి ఉదాహరణగా నిల్చును.

దైవము మరియు ధర్మమును గూర్చి నేను తెల్పిన విషయములను ముస్లిములు గుర్తించక పోవడమే ముస్లిముల దురదృష్టమునకు కారణం. తమ మానసిక భావాలను ధర్మమని భావించిరి. అల్లాహ్ పంపిన ధర్మమునకు ప్రాధాన్యత ఇవ్వలేదు. దానికి

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్లు చేయబడును.**

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 03 OCT 2019 Issue No. 40

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ప్రాధాన్యత ఇచ్చినచో ఇతర విషయములను గుర్తుంచుకొనేవారు. కాని తమ మానసిక కోరికలను ధర్మముగా భావించి వాటినే ఆచరించుచున్నారు. ఫలితముగా ఇతరులకు ఇస్లాం ప్రత్యేకతలను తెలుపే బదులు తమ స్వంత మానసిక ధర్మమును ఆచరించుచు ముస్లిములు ఇతర ముస్లిముల తలలు నరుకుచున్నారు. వారికి ధర్మము, ప్రపంచము రెండు లభించలేదు. ఇతర ధనికుల ముందు చేతులు చాపుచున్నారు. నేటి ముస్లిం ప్రపంచములో మనకు ఇదే కనిపించుచున్నది. పాశ్చాత్య దేశములు ధర్మమును ప్రాపంచికము క్రిందకు తెచ్చినను వారు ప్రపంచమును మాత్రము పొందినారు. నిస్సందేహముగా వీరు కూడ మార్గభ్రష్టులైనారు. కాని వారు కొరుకున్న లక్ష్యమునకు మాత్రం చేరుకున్నారు. ముస్లింలకు అటు ధర్మము లభించలేదు. ఇటు ప్రపంచము లభించలేదు.

ఈ ఇరు రకాల ప్రజల సంస్కరణ కొరకు ఈ కాలములో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ పంపినాడు. అల్లాహ్ ఇటువంటి స్థితులలోనే తమ ప్రవక్తలను పంపును. వారు సరియైన రీతిలో మార్గదర్శనము చేసి ధర్మమును ధర్మముగా, ప్రవర్తనలను ప్రవర్తనలుగా, ప్రపంచమును ప్రపంచముగా సూచింతురు. బాహ్య రూపంలో వారు ఆధ్యాత్మిక సందేశమును తీసుకొని వత్తురు. కాని ఈ మూడు విషయముల మధ్య ప్రగాఢ సంబంధము గలదు. ఆధ్యాత్మికములో ఉన్నతి వలన ప్రవర్తనలు మంచివగును. ప్రవర్తనలు మంచిగైనప్పుడు ప్రపంచ వ్యవహారాలు కూడ మెరుగుపడును. కాని ప్రపంచము మెరుగైనచో ప్రపంచములోని ప్రతి ఒక్కటి వారికి లభించుట అనివార్యము కాదు. అభివృద్ధి చెందుచున్న వారి ప్రవర్తనలు సరైనవిగా యుండవచ్చును. ప్రవర్తనలు సరిగ్గా ఉన్న వారి ధర్మము కూడ సరిగ్గా ఉండవచ్చును. ఇందుకు గల కారణం ఏమనగా అల్లాహ్ యెక్క ఉద్దేశము మానవున్ని తనవైపునకు ఆకర్షించుకోవడమే. ఇదే మానవ జన్మతాః లక్ష్యం. అందుకే అతను ప్రవర్తనల మార్పును, ప్రాపంచిక అభివృద్ధిని ధర్మమునకు అనుసంధానం చేయడమైనది. తద్వారా ఎవరైతే ధర్మము వైపు ఆసక్తి కనబర్చుతారో వారికి మిగిలినవన్ని వాటంతట అవే లభించును. అల్లాహ్ తాలా ఇలా తెల్పెను. సంపూర్ణ విశ్వాసునికి ప్రగతులన్ని లభించును. కాని ఎవరైతే ప్రపంచ ప్రియులలో **జల్ల సాయుహుం ఫిల్ హాయాతి ద్దున్యా** (కహ్ఫ్;105) అనగా ప్రయత్నములన్ని ప్రపంచంలోనే మాయమగునని అల్లాహ్ తెల్పెను. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇందుకు తగిన ఒక ఉదా॥ నను ఇచ్చుచు ఇలా తెలిపిరి. మెత్తమునకు ఆధ్యాత్మికమును స్వీకరించేవారికి అనగా పైనుండి క్రిందికి రావడం కొరకు నిచ్చెన గలదు. కాని క్రింది నుండి పైకి వెళ్ళగోరు వారికి ఎలాంటి నిచ్చెన లేదు.

దీని ద్వారా తెలుయునది ఏమనగా ఈ మూడింటిని సాధించుకొనుటకు వేరు వేరు మార్గాలు కలవు. కాని ఒక మార్గము సంయుక్తంగా కూడ కలదు. ఆ మార్గం అల్లాహ్‌తో అనుబంధమును ఏర్పర్చుకొనుటలో గలదు. ప్రవర్తనల కొరకు ప్రయత్నించినచో ప్రవర్తనలు లభించును. ప్రపంచం కొరకు ప్రయత్నించినచో ప్రపంచం లభించును. ప్రాపంచిక ప్రగతి కూడ లభించును. కాని ప్రతి ప్రయత్నము దాని పరిధిని కల్గియుండును. ఆ పరిధిని దాటి వెళ్ళలేము. కాని ఆధ్యాత్మిక సంస్కరణ చేయువారికి సాధనాలన్నియు లభించును. సహాబాలు (ర.అ లు) ఇస్లాంను స్వీకరించుచున్నప్పుడు దూషించుటను వదిలివేయుదుము. శుభ్రతను పాటించెదము, ఇతర ప్రాపంచిక విషయాలను దృష్టియందు ఉంచుకొనెదము అని వాగ్దానము చేయలేదు. కేవలం **లా ఇలాహా ఇల్లల్లాహొ ముహమ్మదు ర్రసూలుల్లాహొ** అని పఠించేవారు. దీని ద్వారా ప్రవర్తనలలో మార్పులు చోటుచేసుకున్నవి. ప్రవర్తనలలో కలిగిన మార్పుల వలన ప్రాపంచిక వ్యవహారాలు కూడ సరిదిద్దుకున్నవి. ముస్లిముల నిజాయితి ఆ కాలంలో ఒక ఉదాహరణగా పేర్కొనబడేది. వ్యాపారంలో వారి నిజాయితిని చూసి ప్రాపంచికులు ఎలాంటి అనుమానాలకు చోటు లేకుండ ముస్లిమునకు వారి వ్యాపారాలను అప్పగించేవారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణమైటువంటి పరిపాలనను చూసి ప్రజలు ముస్లిములే తమ పరిపాలకులు కావలెనని కోరుకునేవారు. హ్రజత్ ఉమర్ ర.అ గారి కాలంలో ఒక సంధర్భమున రోమన్ సైనికులు అధికమవడంతో యుద్ధంలో ఆటంకములు ఏర్పడగా ముస్లిం పాలకులు యమన్‌ను వీడవలసి వచ్చినది. అట్టి పరిస్థితులలో యమన్ ప్రజలు మీకు సహాయం అందిస్తామని, మీతో కలసి పోరాడుతామని, మీరు వెళ్ళకూడదని ఆర్జించేవారు, ఏడ్చేవారు. వాస్తవానికి యమన్ ప్రజలు కూడ క్రైస్తవులే. రోమన్ ప్రజలు కూడ క్రైస్తవులే. అయినప్పటికి సత్ప్రవర్తన, పరిపాలన దక్షతవలన యమన్ క్రైస్తవులు వారి క్రైస్తవ పాలకులకు వ్యతిరేకంగా పోరాడుటకు, ముస్లిములకు సహాయం అందించుటకు సిద్ధపడిరి. ఛక్రవర్తిత్వం ప్రపంచముదైనా ముస్లింల చక్రవర్తిత్వం ప్రాపంచికమైనది కాదు. ఆ చక్రవర్తిత్వం వారికి ధర్మమును ఆచరించుట వలన లభించినది. అందుకోసమే అది ధర్మమునకు అనుగుణంగా నడిచినది. అందుకోసమే ఆ పాలనలో విశిష్టతలు గలవు. వాటివలనే భిన్న ధర్ములైన కూడ ప్రజలు ముస్లింల పాలనను కోరుకునేవారు. వారి పాలనే కొనసాగినది. వాస్తావానికి ముస్లింలకు పరిపాలన బాధ్యతలు **లా ఇలాహా ఇల్లల్లాహొ ముహమ్మదు ర్రసూలుల్లాహొ** ఫలితంగా లభించినవి. ఎందుకనగా కేవలం నోటి వాగ్దానాలు చేయువారు ప్రపంచమును కూడ చేజార్చుకొందురు. కాని ఏవరికైతే స్వచ్ఛమైన ధర్మము లభిస్తుందో వారి ప్రవర్తనలు, మరియు ప్రపంచం సరిదిద్దుకొనును. నేటి ముస్లిం పాలకులు ఈ సూక్ష్మాంశాన్ని అర్థం చేసుకొని ఈ విధముగా పరిపాలన కొనసాగించినచో ఎంత బాగుండును!.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇలా తెల్పిరి. అల్లాహ్ తాలాతో ఏర్పర్చుకునే అనుబంధాన్ని గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వ్యాపారి ఉదాహరణ నిచ్చుచు ఇలా తెల్పిరి. ఒక వ్యాపారి తాను ప్రయాణంపై వెళ్ళుచున్నందున తిరుగు ప్రయాణంలో తీసుకొనుట కొరకు తమ పట్టణ న్యాయాధిపతి వద్ద కొంత కాలం కొరకు ఒక పెద్ద మొత్తాన్ని దాచి పెట్టుకొనెను. ప్రయాణం ముగించుకొని వచ్చిన పిదప తన ధనమును అడుగగా ఆ న్యాయాధిపతి ఎలాంటి ధనం లేదని తిరస్కరించెను. పైగా నేను ఎవరి ధనంను నా వద్ద జాగ్రత్తపర్చుకోలేదు, జాగ్రత్త పర్చుకోను అని తేల్చి చెప్పెను. ఎంత ధనం? ఎవరికిచ్చావు ? అని ఎదురు ప్రశ్నించెను. వ్యాపారి ఎన్నో సూచికలు తెల్పిన కూడ నేను ఎవరి ధనంను నావద్ద జాగ్రత్తపర్చుకోలేదు అని తిరస్కరించేవాడు. దాంతో వ్యాపారి ఆందోళన చెందసాగెను. చివరికి ఒక వ్యక్తి చక్రవర్తి ఫలాన రోజున తన దర్బారును ఏర్పాటు చేయును ఆ రోజు ప్రజలందరు చక్రవర్తితో తమ సమస్యలను చెప్పుకొనవచ్చును కావున మీరు కూడ వెళ్ళి మీ సమస్యను తెల్పుకోగలరని అతనికి సలహా ఇచ్చెను. అతను ఆ విధంగానే ఆచరించెను. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేనందున, ఆధారాలు లేకుండ న్యాయాధిపతిని దోషిగా నిర్ధారించలేరు కావున చక్రవర్తియే అతనికి ఒక సలహా ఇచ్చెను. ఫలాన రోజున నా రథ యాత్ర మరియు ఊరేగింపు కార్యక్రమాలు జరుగును. పట్టణంలో ప్రవేశించే సమయానికి నీవు న్యాయాధిపతి వద్ద నిలచి ఉండుము. ఎందుకనగా రోడ్లపై పెద్ద, పెద్ద అధికారులందరు స్వాగతించుటకు నిలుచుందురు. నేను నీ వద్దకు చేరుకోగానే నీతో నిర్మోహమాటంగా మాట్లడుదును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz